## ఘనంగా గందోత్సవం...

కల్వకుర్తి ప్రతినిధి సిద్దిక్ నవంబర్ 20 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని 19 వ వార్డు సుభాష్ నగర్ లొ హాజ్రత్ సయ్యద్ జిందా మధార్ షా ఔలియా దర్గా యందు ఘనంగా గంధం నిర్వహించారు. దర్గా యందు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## పోలీసులకు క్రికెట్,వాలీబాల్ కిట్ల పంపిణీ

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం).పోలీసు క్రీడా మైదానం అభివృద్ధి కోసం తెలంగాణ క్రీడల విధుల నుండి సహాయ సహకారాలు అందజేస్తామని శివసేన రెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా పోలీసులకు క్రికెట్, మరియు వాలీబాల్, కిట్లను అందజేశారు,

సూర్యాపేట | గురువారం | 21-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 290 | పేజీలు: 4 | వెల: రూ.1/-




- భూసేకరణపై కుట్రలు చేసినందుకు ఊచలు లెక్కపెడతారన్న సీఎం
- డ్రగ్స్ దొరికితే కేసులు పెట్టవద్దా? అని ప్రశ్న
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని లెక్కలు చెబుతామన్న రేవంత్ రెడ్డి

# చంద్రమండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా... కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు...

## రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

వేములవాడ,నవంబర్20,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీకి కాదు.. చంద్ర మండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా తప్పు చేస్తే అరెస్ట్ అవడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... భూసేకరణపై కుట్ర చేసినందుకు ఊచలు లెక్కపెడతారని హెచ్చరించారు.డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? తన బావమరిది తాగి తందనాలు ఆడితే కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యం దొరికితే కేసు పెట్టవద్దా? కేటీఆర్ ఉరుకులాటలు (పరుగులు) గమనిస్తూనే ఉన్నామని, ఎంత దూరం ఉరుకుతారో చూస్తానన్నారు. తన నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష అన్నారు. తానేమీ లక్షల ఎకరాలు సేకరించడం లేదని, నాలుగు గ్రామాల్లో 1,100 ఎకరాలను మాత్రమే సేకరిస్తున్నామన్నారు.భూసేకరణ చేసి... పరిశ్రమలు తెచ్చి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా భూసేకరణ జరిగిందని గుర్తు చేశారు. భూమిని కోల్పోతున్న రైతులకు మూడు రెట్ల పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. కేసీఆర్‌కు తాను చెప్పేది ఒకటేనని... అసెంబ్లీకి రావాలని... అక్కడ అన్ని లెక్కలు చెబుతామన్నారు. 80 వేల పుస్తకాలు చదివావో కూడా మాట్లాడుదామని ఎద్దేవా చేశారు. రుణమాఫీ లెక్కలు కూడా చెబుతామన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓడించినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు.మీ నొప్పికి మా కార్యకర్తల వద్ద మందు ఉందని, త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగతి తేలుస్తామన్నారు. ఎన్నో ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ హయాంలోనే అన్నారు.

## మహారాష్ట్రలో...
# బీజేపీ కూటమిదే అధికారం

- బీజేపీ కూటమికి 130 నుంచి 160 సీట్లు రావొచ్చునని అంచనా
- కాంగ్రెస్ కూటమికి 120 నుంచి 140 సీట్లు రావొచ్చునని అంచనా

- బీజేపీ నేతృత్వంలోని మహాయుతికి ఓటర్ల పట్టం!




మహారాష్ట్ర,నవంబర్20,(నిజం చెపుతాం) మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్ పోల్ ఫలితాలు బయటకు వచ్చాయి. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి తిరిగి అధికారంలోకి వస్తుందని ఎక్కువ పోల్ సర్వేలు చెబుతున్నాయి. బీజేపీ కూటమికి 130 నుంచి 160 సీట్లు, కాంగ్రెస్ కూటమికి 120 నుంచి 140 సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడిస్తున్నాయి.పీ మార్క్ - బీజేపీ కూటమి: 137 నుంచి 157, కాంగ్రెస్ కూటమి: 126 నుంచి 146పీపుల్స్ పల్స్ - బీజేపీ కూటమి: 182 ప్లస్, కాంగ్రెస్ కూటమి: 97 ప్లస్ఏబీపీ-మ్యాట్రిజ్ - బీజేపీ కూటమి: 150 నుంచి 170, కాంగ్రెస్ కూటమి: 110 నుంచి 130చాణక్య - బీజేపీ కూటమి: 150 నుంచి 160, కాంగ్రెస్ కూటమి: 130 నుంచి 138సీఎన్ఎన్-న్యూస్ 18 - బీజేపీ కూటమి: 154, కాంగ్రెస్ కూటమి: 128లోక్ శాహి మరాఠీ - బీజేపీ కూటమి: 128 నుంచి 142, కాంగ్రెస్ కూటమి: 125 నుంచి 140 దైనిక్ భాస్కర్ - బీజేపీ కూటమి: 128 నుంచి 140, కాంగ్రెస్ కూటమి: 135 నుంచి 150

## గురుకుల పాఠశాలలా లేక
# నరకకూపాలా?: హరీశ్ రావు



- నారాయణపేట జిల్లాలో 50 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయినట్లు వెల్లడి
- స్కూళ్లలో పాఠాల కంటే ప్రాణాలతో బయటపడితే చాలు అనే స్థితికి తీసుకువచ్చారని ఆగ్రహం

హైదరాబాద్,నవంబర్20,(నిజం చెపుతాం) గురుకుల పాఠశాలలా లేక నరకకూపాలా? ప్రభుత్వ పాఠశాలలా లేక ప్రాణాలు తీసే విషవలయాలా? అని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంకిడి గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై ఓ విద్యార్థిని 20 రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతోందని పేర్కొన్నారు. అలాగే, ఈరోజు నల్గొండ జిల్లాలో పాముకాటుకు గురైన విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.ఇప్పుడు నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారని వెల్లడించారు. మీరు విజయోత్సవాలు జరుపుతోంది ఇందుకేనా? అని ప్రశ్నించారు. మీ నిర్లక్ష్యపూరిత వైఖరికి ఇంకెంతమంది విద్యార్థులు బలి కావాలి? అని మండిపడ్డారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులను హైదరాబాదుకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## కొత్త క్రీడా పాలసీకి
# ఏపీ కేబినెట్ ఆమోదం



కర్నూలు,నవంబర్20,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఈరోజు సాయంత్రం ఏపీ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. క్రీడా, పర్యాటక నూతన విధానాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కేబినెట్ భేటీలో పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్ఫ్రా, ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలని ప్రతిపాదించారు. 2024-25 కొత్త క్రీడా పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.

## ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్ నేత
# చిదంబరంకు భారీ ఊరట



ఢీల్లీ,నవంబర్20,(నిజం చెపుతాం) కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిదంబరంకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన ఎయిర్సెల్-మాక్సిస్ మనీలాండరింగ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్నాడు. ఈ కేసులో ఆయనపై విచారణకు అనుమతిస్తూ ట్రయల్ కోర్టు గతంలో ఉత్తర్వులను ఇచ్చింది.ఈ ఉత్తర్వులను చిదంబరం హైకోర్టులో సవాల్ చేశారు. దీనిని విచారించిన న్యాయస్థానం ఆయనపై విచారణకు ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసింది. ఈ మేరకు సింగిల్ జడ్జి ధర్మాసనం ఈడీకి నోటీసులు జారీ చేసింది.ఎయిర్సెల్ - మాక్సిస్ కేసులో చిదంబరం, ఆయన కుమారుడు కార్తి చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ ఛార్జిషీట్‌లు దాఖలు చేసింది. అయితే, ఆ ఉత్తర్వులను నిలిపివేయాలని చిదంబరం హైకోర్టును ఆశ్రయించారు. దీంతో తాజాగా హైకోర్టు ఈ విచారణను నిలిపివేసింది.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ నాయుడు



- తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి
- తెలంగాణ దేవాలయాలకు తోడ్పాటును అందించాలన్న కేటీఆర్

హైదరాబాద్,నవంబర్20,(నిజం చెపుతాం) తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే తెలంగాణ భక్తుల దర్శనానికి తెలంగాణ ప్రాంతానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇచ్చే లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌ను బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు. బీఆర్ నాయుడుకు కేటీఆర్ శాలువా కప్పి వెంకటేశ్వరస్వామి వారి జ్ఞాపికను అందించారు.

# ఝార్కండ్‌లో బీజేపీ చేతికి అధికారం

- బీజేపీ 40కి పైగా సీట్లు గెలుచుకోవచ్చునని అంచనాలు
- కాంగ్రెస్ కూటమి 40 సీట్ల లోపు గెలుచుకోవచ్చునని అంచనాలు
- 1 నుంచి 10 సీట్లు ఇతరులు గెలిచే అవకాశముందన్న ఎగ్జిట్ పోల్స్

ఝార్కండ్,నవంబర్20,(నిజం చెపుతాం), మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ఈరోజు పోలింగ్ ముగిసిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ కూటమి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని ఈ ఫలితాలు చెబుతున్నాయి. ఝార?ండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశముందని, జేఎంఎం కూటమి సీట్లు భారీగా తగ్గే అవకాశముందని ఎగ్జిట్ పోల్ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఇతరులు 1 నుంచి 10 స్థానాల వరకు గెలిచే అవకాశం ఉందని అంచనా వేశాయి.


## దిల్లీలో కాలుష్యం..
# ప్రతి ఇంటా బాధితులే..



దిల్లీ,నవంబర్20,(నిజం చెపుతాం): దేశ రాజధానిలో కాలుష్య తీవ్రత కొనసాగుతూనే ఉంది. గాలి నాణ్యతా సూచీ ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతోంది. అనేక రంగాల క్షేవ్యకలాపాలపై ప్రభావం చూపుతోంది.ఈ క్రమంలో ఢిల్లీలో ప్రతి ఇంటిలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తాజా సర్వే వెల్లడించింది.నగరంలో అనేక చోట్ల కాలుష్య స్థాయిలు 450పైగా కొనసాగుతున్నాయి. అటు పీఎం2.5 కూడా తీవ్రంగానే ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనేక మంది దిల్లీ వాసులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు లోక్ సర్కిల్స్ నివేదిక వెల్లడించింది.దిల్లీలో 75శాతం కుటుంబాల్లో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది గొంతునొప్పి, లేదా దగ్గుతో బాధపడుతున్నట్లు తెలిపింది. కాలుష్య స్థాయిలు పెరుగుతోన్న నేపథ్యంలో 58శాతం కుటుంబ సభ్యుల్లో తలనొప్పి, 50శాతం శ్వాసకోశ సమస్యలతో బాదపడుతున్నారని తాజా సర్వే పేర్కొంది. ఇలా బాధపడుతున్న వారి సంఖ్య నెలలోనే రెట్టింపు అయ్యిందని తెలిపింది.

## మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత..

### సీఎం రేవంత్ ఆగ్రహం...



నారాయణపేట జిల్లాలోని మాగనూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

హైదరాబాద్,నవంబర్20,(నిజం చెపుతాం): నారాయణపేట జిల్లాలోని మాగనూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సీఎం తెలుసుకున్నారు. బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ను ఆదేశించారు. ఈ ఘటనకు బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు తేలితే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని సీఎం స్పష్టం చేశారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విషయంలో రాజీ పడేది లేదని సీఎం తేల్చి చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సమగ్ర విచారణ జరిపి, నివేదిక ఇవ్వాలని నారాయణపేట జిల్లా కలెక్టర్, సీఎంవో అధికారులను ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వెంటనే అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

## అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్‌పై చంద్రబాబు ప్రశంసలు

- రేషన్, ఆధార్ కార్డు ఆధారంగానే ఉచిత గ్యాస్
- ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పామన్న సీఎం

అమరావతి,నవంబర్20,(నిజం చెపుతాం) దీపం పథకం-2ను రాష్ట్ర ఆహార మరియు పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. బుధవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గతంలో మహారాష్ట్రలో రామ్‌నాయక్ అనే కేంద్ర మంత్రిని, ప్రధాని వాజ్‌పెయ్‌ని మెప్పించి ఆ రోజుల్లోనే దీపం పథకంను ఇంటింటికీ అమలు చేసిన పార్టీ టీడీపీ అన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ కట్టడాలు









## - ఆక్రమణదారులకు అధికార పార్టీ అండదండలు

### బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి తీవ్ర విమర్శ

మిర్యాలగూడ నవంబర్ 20 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలు అధికస్థాయిలో జరుగుతుండటంపై భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్య ధోరణి కొనసాగించడంతో పాటు, స్థానిక అధికార పార్టీ నాయకుల అండతో ఆక్రమణదారులు స్వేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆమె తీవ్రంగా మండిపడ్డారు.

రమాదేవి మాట్లాడుతూ, "ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలపై ఆర్థిక భారం మోపుతూ, అక్రమ నిర్మాణాలను అడ్డుకునే విషయంలో పూర్తిగా విఫలమవుతోంది. మున్సిపల్ అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో విఫలమయ్యారు," అని అన్నారు.

"అక్రమ నిర్మాణాల వల్ల పట్టణ అభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతోంది. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా, అధికారులు మౌనంగా ఉండటం అవినీతి పాలనకు నిదర్శనం," అని రమాదేవి మండిపడ్డారు.

మాజీ కౌన్సిలర్ సోమ సుందర్ స్పందన

ఈ విషయమై మిర్యాలగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సోమ సుందర్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాలను నిలిపివేయాలంటూ టిపిఓ సోమయ్యకు వినతిపత్రం అందజేశారు. సోమ సుందర్ మాట్లాడుతూ, "నగరంలో అక్రమ కట్టడాల పట్ల అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే, ఇలాంటి నిర్మాణాలు పట్టణానికి దీర్ఘకాలిక సమస్యల్ని తీసుకురావచ్చు," అని హెచ్చరించారు.

"ప్రజల సంక్షేమం కోసం మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి," అని సోమ సుందర్ డిమాండ్ చేశారు.

మున్సిపాలిటీ అధికారులపై విరుచుకుపడిన బీజేపీ

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి మాట్లాడుతూ, "ఇది అధికార పార్టీ నాయకుల ప్రోత్సాహంతోనే జరుగుతోంది. మున్సిపాలిటీపై బీజేపీ నిరంతరం నిఘా ఉంచుతూ, ప్రజల తరపున ఉద్యమాలు చేస్తుంది," అని స్పష్టం చేశారు.

బీజేపీ నాయకత్వం అక్రమ నిర్మాణాలపై నిరసనలు తీవ్రతరం చేయాలని నిర్ణయించుకుంది. "ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, ఆక్రమణలను నివారించకపోతే ప్రజా ఉద్యమం ప్రారంభమవుతుంది," అని ఆమె హెచ్చరించారు.

ప్రజల ఆగ్రహం, అధికారుల మౌనం

ప్రజలు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "అధికారులు తమ బాధ్యతలను విస్మరించి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం కేవలం అవినీతి పాలనకు ఉదాహరణ మాత్రమే," అని ప్రజలు విమర్శించారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటూ, పట్టణ అభివృద్ధికి దోహదపడాలని మున్సిపాలిటీ అధికారులను కోరారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన: కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కోటి శేఖర్



మునుగోడు నవంబర్ 20 (నిజం న్యూస్): మునుగోడు మండలం, కోతులారం గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కత్తుల లచ్చమ్మ మంగళవారం మృతి చెందారు వారి మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ. 10,000/- ఆర్థిక సహాయం అందజేసిన లికాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్. ఈ కార్యక్రమంలో కోతులారం గ్రామశాఖ అధ్యక్షులు ఏపూరి యాదయ్య, మాజీ సర్పంచి పందుల అంజయ్య, మాజీ వార్డ్ నెంబర్ గుండు రవీందర్, కొండూరి నరసింహ, గుండు చిన్న కృష్ణయ్య, జాజుల బిక్షపతి, రాపోలు బిక్షపతి, ఏర్పుల అంజయ్య, ఏర్పుల హనుమయ్య,కత్తుల యాదయ్య,గుల్లి శంకరయ్య,జాల బచ్చి ప్రసాద్, కర్నాటి వెంకటేష్, జె వి,పందుల శివశంకర్, పందుల యాదగిరి, ఏపూరి కిరణ్ ?మరియు తదితరులు పాల్గొన్నారు...

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



ఆలేరు నవంబర్ 20 (నిజం చెపుతాం)

స్నేహితుల ఔదార్యం జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని చీటూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 - 93 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇటీవల తమ స్నేహితుల అంగీకారంతో తమ స్నేహితుడు అకాల మరణం చెందిన సయ్యద్ ఖలీల్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.చలించిపోయినస్నేహితులు 31000 ముప్పై ఒకటి వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయిలేని రాంరెడ్డి,కాసోజు రాజు,అయిల బీరయ్య,సావిళ్ల అంజయ్య,మడికంటి పరుశరాములు,నకీర్త వెంకన్న,సావిళ్ల చందర్ రావు, సి.హచ్ నర్సింహులు చాగంటి ఎం.శ్రీనివాస్, చిట్యాల అంజన్న, దయ్యాల కుమార్, సానిక శ్రీనివాస్ బ్రహ్మచారి, వీరా సురేష్, కృష్ణమూర్తి,ఆగమల్లు,సిద్దారెడ్డి,కట్కూరియాదగిరి, రామగిరి మదు,సామల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వంచగూడెం లో ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరం ఏర్పాటు



ఆలేరు నవంబర్ 20 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గోలనుకొండ మధుర గ్రామం వంచగూడెం లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స చేయడం జరిగింది.ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు.అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం చేసి,దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది.రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించి విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది.పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.రాజశేఖర్, వీ.ఏ.ఎస్ డా.నవీన్ రెడ్డి,సూపర్వైజర్ భానుచందర్,గోపాల మిత్రులు శ్రీకాంత్,కుమారస్వామి, సుధాకర్,గ్రామ పెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లిలో మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ - ప్రజల సహకారానికి పిలుపునిచ్చిన సిపిఎం



వేములపల్లి నవంబర్ 20 (నిజం న్యూస్)వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో నల్గొండ జిల్లా 21వ మహాసభలను విజయవంతం చేయడానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి ఆర్థికంగా, హార్దికంగా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు.మహాసభ విజయవంతం కావాలని గ్రామంలో ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. మహిళలు, వివిధ వర్గాల ప్రజలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన, మండల కమిటీ సభ్యులు బొమ్మగాని ఎల్లయ్య, వడ్డగాని సైదులు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు ఎలుగబోయిన లింగయ్య, రెమడాల బిక్షం, ఏలగబోయిన నాగయ్య, భారీ వెంకన్న, ఉయ్యాల వెంకన్న, చిలుకల సైదులు, దాసరి మల్లేష్, కొలిపాక వెంకన్న, పర్సనబోయిన ఎల్లయ్య, మంత్రాల మల్లారెడ్డి, బొడ్డు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన నల్లమోతు చైతన్య



వేములపల్లి నవంబర్ 20 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణము జే.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు మాడ్గులపల్లి మండలం గంద్రవానిగూడెం గ్రామానికి చెందిన కోణతం సత్యనారాయణ రెడ్డి కుమారుడి పెళ్లికొడుకు కార్యక్రమం జరిగినది.. ఆదేవిధముగా హౌసింగ్ బోర్డు లోని ఎస్వీ ఫంక్షన్ హాల్ నందు గాలి వెంకట రెడ్డి కుమారుడి వివాహ జరిగినది.. అలాగే రామచంద్రగూడెం లోని ఎస్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ మనందు ముదిరెడ్డి విఠల్ రెడ్డి కుమారుడు , కూతురుల నూతన పట్టు వస్త్రాల0కరణ వేడుక అంగ రంగా వైభవంగా జరిగింది.. ఇట్టి శుభకార్యాలకు మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారి తనయులు నల్లమోతు చైతన్య గారు హాజరై వివాహ కార్యక్రమములో నూతన వధూ-వరులను మరియు నూతన పట్టు వస్త్రాల0కరణ వేడుకలో చిన్నారులను ఆశీర్వదించారు.. వారి వెంట వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఉద్యమ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ లిఫ్ట్ చైర్మన్ అనిరెడ్డి శేఖర్ రెడ్డి, కర్ర శ్రీనివాస రెడ్డి, నల్లమోతు సాంబశివ రావు, %దీ=ూ% నాయకులు %డ% తాజా మాజీ సర్పంచ్ లు బారెడ్డి అశోక్ రెడ్డి, మాలావత్ రవీందర్ నాయక్, నరేష్ తదితరులు ఉన్నారు..

## మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన .. ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ నవంబర్ 20 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప మాలధారణ స్వాముల కోసం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మొదటి రోజు ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కార్యక్రమ నిర్వాహకులతో కలసి స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ స్వాములు అందరూ కలిసి విజయవంతం చేయాలని అన్నారు... ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు , లిగుడిపాటి నవీన్ బ్రదర్స్ , బండారి కుశలయ్య కు.. ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## సుబ్బురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీభవన్ కు బయలుదేరిన సేవాదళ్ నాయకులు



యాదగిరిగుట్ట,నవంబర్20 (నిజంచెపుతాం)

గాంధీభవన్లో నిర్వహించిన అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలకు బుధవారం యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి వారి పాదాల వద్ద కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.ప్రత్యేక వాహనంలో గాంధీభవన్ కు బయలుదేరారు.ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన డిసిసిబి ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు నవంబర్ 20 నిజం న్యూస్): మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామానికి చెందిన వారికిమన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు చెరుకూరి ముత్తమ్మ రూ16500లిమేక బాసిరెడ్డి రూ15000చెక్కులు అందజేసిన లిడిసిసిబి ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు బొందురవి, స్వామి, యాబీష్ రెడ్డి,మల్లేష్, యాదయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు...

## దివంగత నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 88వ జయంతి వేడుకలు



మునుగోడు నవంబర్ 20 (నిజం న్యూస్): దివంగత నేత మాజీ మంత్రివర్యులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్య సభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 88వ జయంతి సందర్భంగా పాల్వాయి స్రవంతి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించినరు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, మరియు మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజు గౌడ్, మరియు సింగిల్ విండో డైరెక్టర్ మార్త మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## యాదగిరిగుట్టలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు



యాదగిరిగుట్ట,నవంబర్ 20(నిజంచెవ్ుతాం) యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన,కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యాంధ్ర పేరు చెప్పినటువంటి చంద్రబాబు గులాంగిరి చేసి డబ్బు సంచులు మోసినటువంటి నువ్వు ఈరోజు మోడీ ని కిషన్ రెడ్డిని విమర్శించడం ఆకాశం మీద ఉమ్మేసినట్టే అని సుష్మా స్వరాజ్ లేకపోతే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. సోనియాను బలిదేవత అన్న రేవంత్ రెడ్డి ఈరోజు కాళ్లు కడిగి నీళ్లు నెత్తిన పోసుకోవాలి అంటున్నారని ఆ నీళ్లు ఎదో మీరే పోసుకోండి గాని 1200 అమరుల ఉసురు పోసుకున్నటువంటి ఆ బలిదేవత నీళ్లు మాకు అవసరం లేదని, సభ్య సమాజం తలదించుకునేలా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి ఇలా దిగజారి మాట్లాడడం సిగ్గుచేటు కావున ఇప్పటికైనా గౌరవప్రదమైన భాషను వాడాలి ఇతరులను కించపరిచే విధంగా మాట్లాడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య,స్టేట్ సెల్ నెంబర్ రచ్చ శీను,మండల అధ్యక్షులు గుంటి పల్లి సత్యం,జెల్ల భానుచందర్,సంతోష్,బోడ బుచ్చిబాబు,మందోజి నరేష్ బూడిద నవీన్,నల్ల వాసుదేవ రెడ్డి,వాల్మీకి అజయ్,వంశీ గోపగాని ప్రసాద్,బండకింది సాయి, శ్రీకాంత్,శివరాత్రి శ్రీశైలం,వంశీ, ప్రవీణ్, ప్రశాంత్,కర్రే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి వారి వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 20 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పి కన్వెన్షన్ హాల్లో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గాలి వెంకట్ రెడ్డి ఏకైక కుమారుడు చి. రాజశేఖర్ రెడ్డి వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ప్రత్యేక అతిథులుగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, వాంకుడోత్ అఖిల్ నాయక్, బూమ్ మట్టా రెడ్డి తదితరులు పాల్గొని వధూవరుల కుటుంబంతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ, "ఇంటి పెద్దల ఆశీర్వచనాలతో కొత్త జీవితం ప్రారంభించిన ఈ వధూవరులు ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో బంధువులు, స్నేహితులు హాజరై వేడుకను మరింత ఆనందభరితంగా మార్చారు.

## బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కంటి ఆపరేషన్ తర్వాత కల్ల జోడుల పంపిణీ



మిర్యాలగూడ నవంబర్ 20 (నిజం న్యూస్)

ఈ రోజు మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం టీకేవీ రంగాచార్య – రంగనాయకమ్మ మెమోరియల్ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు మాధవి దంపతుల ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ పూర్తయిన వారికి కల్ల జోడులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "నిరుపేదలకు ఉచితంగా కంటి చికిత్స అందిస్తూ వారికి చూపుని అందిస్తున్న లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇలాగే వారి సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాలలో కూడా వారి సేవలను అందించాలని కోరుకుంటున్నాము" అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు చెందిన రైతు భూమిని ఆక్రమించుకున్న ఇండియా సిమెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



–బీసీ కమిషన్లో ఫిర్యాదు చేసిన బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 20 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వాడపల్లి శివారులో ఉన్న బలహీన వర్గాలకు చెందిన బీసీ దారగాని వెంకటేశ్వర్లకు చెందిన భూమి సర్వే నెంబర్ 483లో 1.24 భూమిని గత 40 సంవత్సరాలుగా అతను సాగు చేసుకుంటున్న స్థానికంగా ఉన్న ఇండియా సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం భూమిని అక్రమించేందుకు ప్రయత్నిస్తూ నాలుగు రోజుల క్రితం పరిశ్రమ వారు మంది మార్బలంతో యంత్రాలతో వచ్చి సాగు చేసుకుంటున్న భూమిని ధ్వంసం చేయడమే కాకుండా చుట్టూ ఉన్న కడీ లను పెన్సింగ్లను సైతం విరగగొట్టారు గతంలో కూడా ఈ పరిశ్రమలు ఇబ్బందులు పెడితే భూ యజమాని ధారగాని వెంకటేశ్వర్లు గారు మిర్యాలగూడ కోర్టు ను ఆశ్రయించగా ఆయనకి అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని, జిల్లా కోర్టులో కూడా ఆయనకే అనుకూలంగా తీర్పునప్పటికీ బీసీ రైతును ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అయనకు న్యాయం చేయాలనీ లింగంగౌడ్ ఫిర్యాదు చేశారు.

## గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోటియా నాయక్ ముందస్తు అరెస్ట్




మిర్యాలగూడ నవంబర్ 20 (నిజం న్యూస్)

ఈరోజు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చల్లో లగచర్ల కార్యక్రమానికి మేము వెళుతుండగా మమ్మల్ని అక్కడికి వెళ్ళనీయకుండా అరెస్టు చేయడం జరిగింది దీనికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోటియా నాయక్ అన్నారు మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో రూరల్ పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ఉద్యమాలను అరెస్టులతో ఆపలేరని లగచర్ల బంజారా గిరిజన రైతుల జోలికొస్తే బంజారా జాతి పవర్ ని చూపిస్తామన్నారు గిరిజన ఓట్లతో అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు వెంటనే బాధితులకు న్యాయం చేయాలని లేనియెడల ఉద్యమం మరింత బలోపేతం చేస్తామని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని అదేవిధంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు ఖబర్దార్ రేవంత్ రెడ్డి అని నివాదాలు చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రవీందర్ నాయక్ రాజు నాయక్ వెంకటేష్ నాయక్ రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కడం కస్తూర్బా గాంధీ స్కూల్లో స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేసిన నాంపల్లి గిరి



మాడుగుల పల్లి మండలం నవంబర్ 20 (నిజం చెప్తాం)

మాడుగుల పల్లి మండలంలో కుక్కడం గ్రామంలో కస్తూర్బా గాంధీ స్కూల్లో కలివెళ్లపాలెం గ్రామానికి చెందిన నాంపల్లి గిరి సరిత విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థులు స్పోర్ట్స్ పై ఎక్కువగా ప్రాధాన్యత చెందాలని ఉద్దేశంతో దుస్తులు పంపిణీ చేయడం జరిగింది విద్యార్థులు క్రీడలపై ఎక్కువ నైపుణ్యత పెంచాలని కోరారు

## స్థానిక సంస్థల్లో బీసీలకు దామాషా అవకాశాలు కల్పించాలంటే, 73, 74 ఆర్టికల్స్ సవరించాలి ..టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్"




మిర్యాలగూడ నవంబర్ 20 (నిజం న్యూస్)

లితెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు, అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్, స్థానిక సంస్థల్లో బీసీలకు దామాషా అవకాశాలు తక్కువకు పోవడానికి కారణంగా 73, 74 రాజ్యాంగ సవరణలను గుణపాఠం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన అభిప్రాయానికి అనుగుణంగా, ఈ సవరణలు బీసీలకు సరిపడా రక్షణ ఇవ్వకుండా, ఆయా రాష్ట్రాల శాసన సభల నిర్ణయాలకు వదిలిపెట్టినట్లు పేర్కొన్నారు. 2010 లో సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ సీలింగ్ విధించడంతో కూడా, బీసీలకు అవకాశాలు తగ్గిపోవడానికి ప్రధాన కారణంగా నిలిచిందన్నారు. టీటీడీపీ నాయకులు ఈ సవరణలు సవరించాలన్నా, 50% సీలింగ్‌ను ఎత్తివేయాలన్నా, బీసీలకు స్థానిక సంస్థల్లో సరైన అవకాశాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా చెప్పారు. చంద్రబాబు నాయుడు పై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నవారిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 73, 74 ఆర్టికల్స్, 50% సీలింగ్ దృష్ట్యా బీసీలకు సముచిత రిజర్వేషన్లు దొరకాలంటే, కోర్టు జోక్యం లేకుండా, ఈ అంశాలను 9వ షెడ్యూల్లో చేర్చాలని పోగుల సైదులు గౌడ్ వ్యాఖ్యానించారు.

## బస్వాపురం రిజర్వాయర్ పూర్తి నిర్మాణంకై 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 20(నిజం చెపుతాం)

బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేసినారు. బుధవారం జిల్లా కేంద్రంలో రైతు బజార్ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయుటకు 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, నిర్వాసితులకు నష్ట పర్యాయం చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బస్వాపూర్ రిజర్వాయర్ ప్రారంభం చేసి 15 సంవత్సరాలు అవుతున్న ఇంకా పూర్తి కాలేదని అన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తి నిర్మాణం జరిగితే సాగునీరు,త్రాగు నీరుకు జిల్లాకు అందుతుందని అన్నారు. ఎన్నికల ప్రచారానికి రిజర్వాయర్ నిర్మాణం చేశామని ప్రచారాలు చేశారు తప్ప నిర్మాణం పూర్తి చేయలేదని వారన్నారు. రిజర్వాయర్ పూర్తి నిర్మాణం కోసం 500 కోట్లు అవసరం ఉంటే 50 కోట్లు ప్రకటించి ఆర్భాటాలు చేస్తున్నారని వాటితో రిజర్వాయర్ పూర్తి నిర్మాణం ఎట్లా పూర్తి అవుతుందని వారు ప్రశ్నించారు. రిజర్వాయర్ లో ఇండ్లు,భూమి కోల్పోయిన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నష్టపరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపుతుందని విమర్శించారు. రిజర్వాయర్ లో భూమి, ఇండ్లు, కోల్పోయిన వారికి నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందలేదనిన్నారు. రిజర్వాయర్ పూర్తి చేయడంతో గోదావరి జలాలను అందించవచ్చని అన్నారు. ప్రభుత్వం మూసికి 1,50,000 కోట్లు కేటాయించి సుందరీకరణ చేస్తుందని ప్రకటించారు. బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తి నిర్మాణం కోసం 500 కోట్లు వెంటనే ప్రభుత్వం కేటాయించి పూర్తి నిర్మాణం చేపట్టాలని,భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందరికీ చెల్లించేటట్లు ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు. ఈ సామూహిక నిరసన దీక్షకు బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు,మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ,దయ్యాల నరసింహ,సిరిపంగి స్వామి,బబ్బూరి పోశెట్టి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియా రాజు,సిపిఎం మండల,పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య,వనం రాజు, వల్లాస్ అంజయ్య, కొండమడుగు నాగమణి, కొండ అశోక్,మధ్యపురం బాల్ నరసింహ, కొండాపురం యాదగిరి, పాండాల మైసయ్య,పొట్ట యాదమ్మ,మంద కిరణ్, మచ్చ భాస్కర్,నరాల చంద్రయ్య,దిడ్డి కాడి మైసయ్య,ఎండి.సలీం, మధ్యబోయిన సుందరయ్య, ఎనబోయిన లింగం తదితరులు పాల్గొన్నారు.

## ధర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్

తిరుమలగిరి (సాగర్ )నవంబర్ 20 (నిజం న్యూస్)

గిరిజన సంక్షేమం సంకల్పం నుండి సత్వర ఆచరణ దిశగా

సరైన వసతులు లేనటువంటి నివాస ప్రాంతాల్లోని గిరిజనులకు రహదారులు, నీళ్ళు, ఆరోగ్యం, టెలికం, విద్యుత్తు మరియు గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాల కల్పన.

ఈ పథకపు అంచనా వ్యయం

.79,156 దేశ వ్యాప్తంగా గల 30 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 63,843 గ్రామాల్లో నివసిస్తున్నటువంటి మొత్తం 5.338 కోట్ల మందికి

పైగా గల గిరిజనులకు కనీస వసతుల కల్పన ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం పై పాత చింతలపాలెం, పాత నెల్లికల్ గ్రామాలలో గ్రామ సభ ఏర్పాటు చెయనైనది

ఇందులో ఈడి ఎస్టీ కార్పొరేషన్ రాజ్ కుమార్ ఎంపీడీవో ఎంపీవో ఎంఈఓ అందరూ మండల అధికారులు, గ్రామ స్థాయి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## బాలల హక్కులకు భరోసా ఇద్దాం



– బాలల హక్కుల పరిరక్షణ వేదిక

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 20(నిజం చెపుతాం)

ఐక్యరాజ్యసమితి 1959 నవంబర్ 20న బాలల హక్కుల ఒప్పందాన్ని ఆమోదించిన సందర్భంగా ప్రతి ఒక్కరూ బాలల హక్కులకు భరోసా ఇవ్వాలని జవహర్ బాల్ మంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్,బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఆవుల వినోద్ కుమార్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (నెంబర్ 2 స్కూల్ )లో జరిగిన "ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం"లో వారు పాల్గొని మాట్లాడుతూ...దేశానికి అత్యంత విలువైన ఆస్తి పిల్లలే అని, భారత జనాభాలో 40 శాతం మంది 18 ఏళ్ల లోపు బాలలే ఉన్నారని వారు తెలిపారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో లెక్కల ప్రకారం,2022 సంవత్సరంలో బాలలపై 1,62,449 నేరాలు నమోదయ్యాయని, అంటే ప్రతి నాలుగు నిమిషాలకు పిల్లలపై ఒక నేరం జరుగుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. 2022లో పది వేల మంది బాలలు ఆత్మహత్య చేసుకున్నారని వారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనం బాలలకు వ్యాకరణం,గణితం లాగా –స్థైర్యాన్ని కూడా బోధించాలన్నారు. చిన్నతనం నుండే అపారమైన సవాళ్లను అధిగమించిన వ్యక్తుల స్ఫూర్తిదాయక జీవిత చరిత్రలు పిల్లలకు అందించాలన్నారు. ఎక్కువగా నేరాలు ఒంటరి బాలలపై జరుగుతాయి కాబట్టి పిల్లలు స్నేహితులతో కలిసి తిరగడం కీలకమని,నేరం'వద్దు' అని స్థిరంగా చెప్పగలగటం, 'కాపాడండి అని గట్టిగా అరవడం,వేగంగా పరుగెత్తడం,చొరవతో సాయం కోరడం... వంటివి పిల్లలకు నేర్పాలని వారు కోరారు. అలాగే 100, 1098 వంటి హెల్ప్ లైన్ నెంబర్ లను ఉపయోగించి ఆపద నుండి గట్టెక్కాలని వారు పిల్లలను కోరారు. అనంతరం భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించారు. రాజ్యాంగం యొక్క ప్రియాంబుల్ ను పిల్లలచే చదివించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి శంకరయ్య, సుధాకర్, మురళి,భానుప్రభ, విద్యార్థులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



ఆలేరు నవంబర్ 20 (నిజం చెపుతాం)

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది నీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేటు సమీపంలో రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఆలేరు మండలం,పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ మరియు నంద గంగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండానే సంవత్సర కాలం ముగిసిందని ఇది చాలా నట్టుగా విజయోత్సవాలు జరుపుకోవడం ఏంటని ప్రశ్నించారు...?తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలపడుతుందనే భయంతోనే ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశాడని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పూర్తి మద్దతు బిజెపి పార్టీ ఇచ్చిందని ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ తొత్తుగా ఉంటూ తెలంగాణకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తన తప్పు కప్పిపుచ్చుకునేందుకే బిజెపి పార్టీపై నిందలు వేస్తున్నారన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయని ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతు, మహిళా నిరుద్యోగ సమస్యలను పక్కనపెట్టి హైడ్రా అంటూ కొత్త డ్రామాకు తెర లేపాడన్నారు. పేద ప్రజలను పక్కదోవ పట్టించనీకే మూసి సుందరీ కరణ అంటూ ముందుకు వస్తుండు అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది బిజెపి తోటి సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్,ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు భోగా శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి దశరథ,మండల ప్రధాన కల్లెం రాజు అంకిరెడ్డి శ్రీనివాస్,జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు సందీప్ మురళి ఓబీసీ పట్టణ అధ్యక్షులు సంపత్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పూల హనుమంతు,నాయకులు వెంకటేష్ భాస్కర్,అమరేందర్,శంకర్,వడ్డేపల్లి కిషన్,స్వామి,సందీప్,సారయ్య , పరశురాములు,శివ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద అమ్మాయికి రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



చౌటుప్పల్ నవంబర్ 20(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామములో తల్లిదండ్రులు కోల్పోయిన కాంగ్రెస్ పార్టి కుటుంబానికి చెందిన నిరుపేద అమ్మాయి అనూషకు రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవ్ రెడ్డి సహకారంతో 15వేల రూపాయలను బుధవారం రాజీవ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖయ్యుం,చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ ట్రస్టు నిరుపేద కాంగ్రెస్ కుటుంబాలకు అప్పన్న హస్తంలా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాశం బాబు,ట్రస్టు కోశాధికారి నల్ల నర్సింహ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోయ రామచంద్ర, మండల కాంగ్రెస్ నాయకులు లందగిరి భీమయ్య, సామకూర రాజయ్య, నందగిరి యాదయ్య, గుండెబోయిన ఐలయ్య,బద్రి గాలయ్య,బద్రి బాలరాజు,వంగూరి సునీల్,వంగూరి సదానందం,పాశం జానీ తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్లు నిండిన ప్రతి రజకునికి ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలి



-ప్రపంచానికీ మొట్ట మొదటి శాస్త్రవేత్త రజకుడు.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 20(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డెబోయిన శ్రీధర్ బుధవారం రోజు విలేకరులతో మాట్లాడుతూ...ప్రపంచానికీ మొట్ట మొదటి శాస్త్రవేత్త రజకుడు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంకా వెట్టిచాకిరి చేస్తున్నా జాతి రజకులు మాత్రమే అని మురికి చెపుట కంపుకొట్టే, దుస్తులను (బట్టలను) ఊరు బయట చెరువు దగ్గరికి తీసుకెళ్లి ఉడికించిన నీళ్లతో మంచి మల్లెపూల సువాసనలు వచ్చేలాగా పరిశుభ్రం చేసి ఆ దుస్తులను ఇస్త్రీ చేసి ప్రజా ఆరోగ్యాన్ని కోరుకునే రజక బిడ్డ ఈ ప్రపంచానికి ఒక శాస్త్రవేత్తగా మారి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు, అని తెలిపారు. కాని రజకుల బ్రతుకులు జీవితాలు మాత్రం నోటికాడి బుక్క కోసం ఎదురుచూసే రోజులుగా రెక్క ఆడితే కాని డొక్కా ఆడని విధంగా ఆవేదన భరితంగా మారిపోయాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రజక వృత్తి చేసుకునే రజకులకు మరియు రజక మహిళల కు రక్షణ ఏది కులవృత్తికి సరిపడా విలువేది చాకలి,రజక,యువత కులవృత్తి కాకుండా విద్య అభ్యసించి ఉద్యోగం పొందాలంటే దేశంలో కొన్ని చోట్ల రజకులు ఎస్సీ లుగా మరికొన్ని చోట్ల బీసీలుగా వున్నారు. కుల వృత్తి చేసుకొనే 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి పెన్షన్ ఇవ్వాలనీ అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజకీయంగా రజకులకు అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీ పర్రే మైసమ్మ కళ్యాణ లగ్నపత్రిక ఆవిష్కరణ



ఆలేరు నవంబర్ 20 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కొలనుపాక రోడ్డు లో శ్రీ పర్రె మైసమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా విగ్రహ ప్రాణ ప్రతిష్ట కళ్యాణ లగ్న పత్రిక పంబాల పంతులు బాల నరసింహ రాజు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి బుధవారం నాడు ఆవిష్కరించారు.క్రోధినామ సంవత్సర మార్గ మాస,తిథి,షష్టి,డిసెంబర్ 7వ తేదీన శనివారం నాడు ఉదయం 11 గంటలకు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేయుట,సాయంత్రం 6:30 నిమిషాలకు జలాలు అమ్మవారి జలాబి వాసం,దాన్యాబివాసం పుష్పాదివాసం,పుష్పబి వాసం జరుపుతు, 9:30 గంటలకు పర మైసమ్మ కథ జరుపుతూ అమ్మవారి మహిళలు తీయడం తీయబడతాయి.ఎనిమిదో తేదీ ఆదివారం తెల్లవారుజామున 3:40 నిమిషాలకు బర్రె మైసమ్మ కళ్యాణం భక్తుల సమక్షంలో నిర్వహిస్తారు.ఉదయం 8:30 గంటలకు అమ్మవారికి నాగవెల్లి పెద్దపట్నం వేస్తారనీ, ఆ భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి బలిచ్చి గుమ్మడికాయలు కొట్టి,గావు పట్టి పండగ నిర్వహిస్తారు.అనంతరం పరమైసమ్మ పండుగ ముగుస్తుందనీతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరెడ్డి,ఎలుగల మహేందర్, బిక్షపతి, యేలుగల కుమారస్వామి,యేలుగల జగన్, యేలుగల పాపయ్య ,యేలుగల శ్రీనివాస్,కొరుటూరి నరసింహులు,జల్లి నరసింహులు,ఎలుగల శివ కుమార్,ఎలుగల భూపాల్,సోమశెట్టి పవన,ఎలుగల అంజమ్మ,హారిక,ఎలుగల పావని,యాదలక్ష్మి,ఎలుగల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను జయప్రదం చేయండి



జోగు అంజన్న

వలిగొండ నవంబర్ 20(నిజం చెపుతాం)ఈనెల 27,28న కరీంనగర్ నుండి వేములవాడ వరకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కరీంనగర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే విజయ సంకల్ప మహా పాదయాత్రలో రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, బత్తిని రవీందర్, ఎక్కలదేవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 20, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పాలకుర్ల జంగయ్య,జంగమ్మ దంపతుల కుమార్తె పాలకుర్ల దివ్య వివాహానికి బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,100 కేజీల బియ్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు నా వంతుగా సహాయ సహకారాలు చేయడానికి నేను ముందుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సదర్ పల్లి వెంకటేష్,మారసాని సాయి,బొంగు మధు,పాలకుర్ల లింగస్వామి, సోమనబోయిన మహేష్,పాలకుర్ల సాయి, నీళ్ల సురేష్,తదితరులు,పాల్గొన్నారు.

# కెసిఆర్ మహా వృక్షాన్ని పీకే దమ్ము రేవంత్ రెడ్డికి లేదు



సంవత్సరం కాకముందే పూర్తిగా విఫలమైన ప్రభుత్వం

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆగ్రహం

తుంగతుర్తి, నవంబర్ 20 నిజం చెపుతాం

మహా వృక్షం లాంటి కెసిఆర్ ను బిఆర్ఎస్ పార్టీని పీకే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి లేదని తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సి ఎస్ ఐ చర్చిని. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్దాలకోరు, అబద్దాలకు పర్యాయపదంగా ఉన్నటువంటి దగాకోరు ప్రజలను మోసం చేస్తున్నటువంటి నీచుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. మంగళవారం వరంగల్ లో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ అనే మొక్కను ఇక ఎదగనీయ్యను అని ప్రగల్బాలు పలుకుతూ శపథం చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఎవరు మొక్క, ఎవరు మహావృక్షం, ఏ మొక్క ఎక్కడ మొలుస్తుంది, ఏ మొక్కను ఎవడు మలవనీయడు అనే కనీస సోయి లేకుండా మాట్లాడుతూ భావ దారిద్ర్యం తో కొట్టుమిట్టాడుతున్న దౌర్భాగ్యుడు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఈరోజు వరకు పెట్టిన ప్రతి మీటింగ్ లో కెసిఆర్ తిట్టడమే సీఎం పనిగా పెట్టుకున్నాడని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తెలంగాణ రాష్ట్ర జాతిపిత, చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించి, 10 సంవత్సరాలు నిర్విరామంగా శ్రమించి తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకపోయి తెలంగాణ అభివృద్ధి రేటును పెంచిన మహానీయుడు కేసీఆర్ అని అన్నారు. నాడు తుంగతుర్తి నియోజకవర్గంలో గోదావరి జలాలను తీసుకువచ్చి 1,20, వేల ఎకరాలకు నీరు అందించి 12 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించడానికి దోహదపడిన ఘనతనాటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అన్నారు. కెసిఆర్ మహా వృక్షమని మర్రి చెట్టు కంటే ఎక్కువ అని ఆ చెట్టుకు ఉన్న ఊడను కూడా పీకే దమ్ము నీకు గాని నీ పార్టీ గాని లేదని చెప్పారు. ఒకవేళ టీకాల్చి వస్తే తులసి వనంలో గంజాయి మొక్కగా ఉన్న సీఎం రేవంత్ ను పీకడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఏ ఒక్క డిపార్ట్మెంట్ అయినా ఏ ఒక్క వర్గమైనా సంతోషంగా ఉందో చెప్పాలన్నారు. నియంత్రించాల్సిన పోలీసులు ధర్నా చేసే దౌర్భాగ్య స్థితికి తెచ్చిన సీఎం రేవంత్ ను పీకాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులకు డిఏ తో పాటు రైతు భరోసా దిక్కే లేదన్నారు. ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఏమయ్యా అని ప్రశ్నించారు. చేయాల్సినటువంటి సంక్షేమ పథకాలు అమలు చేసే దమ్ము లేక కేసీఆర్ పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. ఓటుకు నోటు కేసులో జైలుకుపోయిన నువ్వు నీతి వాక్యలు మాట్లాడడం అస్యాస్పదమన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తిరుమలగిరి మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీను, దుర్గయ్య, కడారి దాసు,గోపగాని శ్రీను, ఉప్పుల నాగమల్లు, ఉప్పుల సైదులు, మట్టిపల్లి వెంకట్, వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## 26 ననిరసన కార్యక్రమాలను ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది



హుజూర్ నగర్ నవంబర్ 20 నిజం చెపుతాం

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 26న నిరసన కార్యక్రమాలు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని 10 జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిక కరుణాకర్ రెడ్డిలు తెలిపారు. బుధవారం పట్టణంలో ఈనెల 26న తలపెట్టిన నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందన్నారు. డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఇతర నిత్యవసర ధరలను పెంచి పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపిందన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ను సవరించాలని, అత్యధిక ధనవంతుల ఆదాయంపై టాక్స్ పెంచి దానిని విద్యా, వైద్యం వంటి వ్యవసాయ రంగాలకు కేటాయించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ తో పాటు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని, బొగ్గు బ్లాకుల వేలాన్ని వాయిదా వేయాలని, నేరుగా సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పెన్షన్ 10000 అందరికీ అందించాలని ఇతర డిమాండ్లు అమలు చేయాలని కోరారు ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి.. యరగాని గురువయ్య ఐ ఎన్ టి సీ యూసిపట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్.. మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి.. జిల్లా సహయ కార్యదర్శి చింతకాయల రాము.. బ్లాక్ ఐ ఎన్ టి సి అధ్యక్షులు సయ్యద్ ముస్తాఫా.. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి.. మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ.. చింతలపాలేం మండల అధ్యక్షులు కత్తుల రవిందర్.. నేరెడుచర్ల మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఎస్ డబల్ సి గోడమ్స్ యూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్న.. ఫ్రూట్ మర్చంట్ యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్.. పెట్టి వేండర్స్ యూనియన్ అధ్యక్షులు జాన్ సైదా పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శీలం వీరయ్య.. ఆటో యూనియన్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ కి మాలల్లారా కదలిరండి

**డిసెంబర్ 1న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మాలల సింహగర్జన కరపత్రం ఆవిష్కరణ**



హుజూర్ నగర్ నవంబర్ 20 నిజం చెపుతాం

హుజూర్ నగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు

హుజూర్ నగర్ లోని టౌన్ హాల్లో హుజూర్ నగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన మాలల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అక్కడ నుంచి ర్యాలీగా తరలి వెళ్లి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి డిసెంబర్ 1న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించి అనంతరం రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకాలి అని రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమని మన హక్కులను పరిరక్షించుకోవడం కోసం కుల వివక్షత అంటరానితనం అనుభవించింది దళిత జాతి లే అని రిజర్వేషన్ శాతం పెంచకుండా దళితులను విచ్ఛిన్నం చేసి రిజర్వేషన్ నీరు కార్చే విధంగా కుట్ర జరుగుతుందని 1267 ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు.డిసెంబర్ 1న మాలలు తమ బలాన్ని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చిందని మాలలు తమ ఆత్మ గౌరవం కోసం ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛందంగా నాయకుడిగా ఏర్పడి మాల జాతి అస్తిత్వాన్ని కాపాడుకోవాలని మన చరిత్ర మాల జాతి అంటే మల్ల యోధులు గా గుర్తుండే విధంగా వర్గీకరణ కారకులకు బుద్ధి చెప్పాలని అన్నారు.ప్రతి ఒక్క గ్రామం నుంచి లక్షలాదిగా తరలి డిసెంబర్ 1న చలో హైదరాబాద్ మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మరియు రాష్ట్ర కో కన్వీనర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి ఎర్రమళ్ళ రాములు,సూర్యాపేట జిల్లా కన్వీనర్ వీర్జాల వేణు బలరాం, ఉద్యోగ సంఘం ఉద్యోగ సంఘం జిల్లా కో కన్వీనర్ నామ నాగయ్య, కో కన్వీనర్లు కట్ట సైదులు, ఆసోద రవి, జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండలాల మాల నాయకులు,పోతుల జ్ఞానయ్య, లచ్చి మల్ల నరసింహారావు, గొట్టిముక్కల రాములు, దాసరి పున్నయ్య, కోటమ్మ, వెల్దండ పెద్ద మాల మరియు ముఖ్యులు అంతోని ,అరుణ్, రాంబాబు, కోటేశ్వరరావు, ప్రవీణ్, నరసింహారావు, ప్రసాద్, సువాసిని, నగేష్, సైదులు,రాములు, కొచ్చర్ల ప్రసాద్,కాశయ్య, వెంకటేశ్వర్లు, బాబురావు, జానయ్య, తిరపయ్య, రాయప్ప, శ్రీను, ప్రసాద్, కిరణ్,తదితరులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు జన్మదిన వేడుకలు



కోలాహలంగా ఎర్నేని జన్మదిన వేడుకలు-

ఎర్నేని జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం-

కోదాడ, నవంబర్ 20 (నిజం చెపుతాం)

కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలు ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎర్నేని టవర్స్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఎర్నేని అభిమానులు భారీగా తరలివచ్చి బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.తమ అభిమాన నాయకుడు ఎర్నేని ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని రాజకీయాల్లో ఉన్నతమైన పదవులు అందుకొని పేదలకు వారు మరింత కాలం సేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎర్నేని కుసుమ, బాబు దంపతులు కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,వరప్రసాద్ రెడ్డి,వంటి పులి వెంకటేష్, ముత్తినేని సైదేశ్వరరావు, నెమ్మది దేవమని,రావెళ్ల కృష్ణారావు,గరినే శ్రీధర్, దేగ శ్రీధర్,కోటిరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, చేపల భాస్కర్,పంది తిరపయ్య, లైటింగ్ ప్రసాద్, నలజాల శ్రీనివాసరావు, అప్పారావు, బాగ్దాద్,షమీ, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జను విజయవంతం చెయ్యాలి



కోదాడ, నవంబర్ 20 (నిజం చెపుతాం)

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా డిసెంబర్ 1 తేదీన హైదరాబాదులో పరేడ్ గ్రౌండ్ లో మధ్యాహ్నం 12 గంటలకు తలపెట్టిన మాలల సింహగర్జన సభను విజయవంతం చేయడానికి ఈరోజు కోదాడ పట్టణంలో అవగాహన సదస్సు మరియు అదేవిధంగా కరపత్రాలు విడుదల చేసినారు. ఇట్టి కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కో కన్వీనర్ ఎర్రమళ్ళ రాములు, జిల్లా కన్వీనర్ వేణు బలరామ్, జిల్లా కో కన్వీనర్ కట్ట సైదులు, ఉద్యోగస్తుల సంఘం కో కన్వీనర్ నామ నాగయ్య, కోదాడ పట్టణ కన్వీనర్ పిడతల శంకర్ కోదాడ నియోజకవర్గం కన్వీనర్ గుజ్జా ఆంజనేయులు, కో కన్వీనర్ కొమ్ము రమేష్, చెవుల నాగేశ్వరరావు, సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులు కందుల శ్రీకాంత్, రాంబాబు శంకర్,పుల్లయ్య, సందీప్,వినోద్, మహిళా జిల్లా కన్వీనర్ పిట్టల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## పెన్ పహాడ్ ఎస్ ఐ గా కె గోపికృష్ణ బాధ్యతలు స్వీకరణ




పెన్ పహాడ్ నవంబర్ 20 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల నూతన ఎస్సైగా కే గోపికృష్ణ

బుధవారం బాధ్యతలు స్వీకరించారు సూర్యాపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై పెన్పహాడ్ కు విచ్చేసినారు గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన పెరిక రవీందర్ ను సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేసిన నారు నూతనముగా విచ్చేసిన ఎస్సై కే గోపికృష్ణ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మండలంలో అక్రమ వ్యాపారాలు, యువత సెడు మార్గాములో నడవకుండా , తగిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మృతుని కుటుంబానికి భవాని యువజన సంఘం సభ్యుల సహకారం



పెన్ పహాడ్ నవంబర్ 20 నిజం చెబుతాం

ధర్మపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన నెమ్మది సైదులు కుటుంబానికి ధర్మాపురం భవాని కమిటీ సభ్యులు 50%ఎస్త్ర% ల బియ్యం అందజేయడం జరిగింది వారికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నాడు తల్లి కూడా చిన్నతనంలోనే మరణించడం జరిగింది కుటుంబ యజమాని మరణించడంతో వారు దిక్కులేని పరిస్థితిలో ఉండడంతో వారి కుటుంబం అనాథలుగా మిగిలిపోయారు వారికి కమిటీ సభ్యులు బియ్యం అందజేయడం ద్వారా గ్రామంలో పలువురు భవాని కమిటీని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి తాడూరి లింగయ్య ఆధ్వర్యంలో చేవు గాని అంజయ్య సతీష్ శ్రీనయ్య పరుషు రాములు సాయి జనయ్య లింగయ్య సైదులు మిగతా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా?



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 20 నిజం చెబుతాం:

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో 8వ వార్డులో అశోక్ నగర్ లో విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న స్తంభం సపోర్ట్ నుండి పక్కకు ఒరిగి దారిలోకి పడిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ అధికారులు తరసు చూస్తూ పోతున్నారు తప్ప పట్టించుకునే నాథుడు లేడని అశోక్ నగర్ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ మెయిన్ బజార్ నుండి వాహనాలు సైకిల్ మోటార్లు గ్రామ ప్రజలు నడుస్తూ ఉంటారు ఏ సమయములో ఆ విద్యుత్ స్తంభం ఎవరి మీద పడిపోతుందో తెలియని పరిస్థితిలో భయభ్రాంతులతో ప్రజలు ఆ వీధిలో నడుస్తున్నారు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఒరిగిపోయిన స్తంభాన్ని సరిచేయాలని ధూపహాడ్ గ్రామములోని అశోక్ నగర్ ప్రజలు విద్యుత్ అధికారులను కోరుతున్నారు....

## మహేష్ బాబు ఫ్యాన్స్ కలయిక



కోదాడ, నవంబర్ 20 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని 26 వ వార్డు నందు గల పిట్టల భాగ్యమ్మ నివాసం నందు కోదాడ మహేష్ బాబు మహిళా ఫ్యాన్స్ సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం నందు మహిళా ఫ్యాన్స్ పిట్టల భాగ్యమ్మ విజయ, కందుల మహేష్, కొట్టే నాగేంద్ర, జానకమ్మ, పద్మ, సుబ్బాయమ్మ, వెంకటమ్మ, కందుల యశోద, సక్కుబాయమ్మ, విజయ, వెంకమ్మ, హేమలత, మున్ని షేక్, షేక్ మైబూబి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడే జెండా ఎర్రజెండా



సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లులి

పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 20 నిజం చెబుతాం:ఈనెల 29, 30 డిసెంబర్ 1 తేదీల్లో జరిగే సిపిఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని చీదేళ్ళ, తంగేళ్ళగూడెం గ్రామాల్లో బుధవారం జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఈనెల 29న సూర్యాపేటలో భారీ ర్యాలీతో గాంధీ పార్కులో భారీ బహిరంగ సభ జరగనుందని ఈ బహిరంగ సభకు వివిధ ప్రాంత రైతులు, వ్యవసాయ కూలీలు గీత కార్మికులు, హమాలీలు, ఉద్యోగులు, మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, కొండమిది రాములు, సీనియర్ నాయకులు గుర్రం గోపాల్ రెడ్డి, చందా లింగయ్య, జంగిలి చంద్రయ్య, చంద రామారావు, కొండమీది వెంకన్న, గుణగంటి పోతురాజు, దేశగాని కాశయ్య, దేశగాని గోపయ్య, దేశగాని పిచ్చయ్య, అబ్బగాని లక్ష్మయ్య, గుణగంటి సత్యమ్మ, దేశగాని సోవమ్మ, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు .

## ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి



నేరేడుచర్లనవంబర్ 20 (నిజం చెపుతాం న్యూస్):

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరిస్తూ తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వూట్కూరి బార్గవ్ సైదులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం అమలు చేస్తే వాటిలో 10శాతం ఒక్క మాల సామాజిక వర్గానికే చెందుతుందున్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల ఎస్సీలలో ఉన్న 59 కులాలలో అన్ని వార్తల వారికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీను, మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగ ఆర్కే, నాయకులు పల్లె భాస్కర్, పెదపంగ ప్రవీణ్, దోరెపల్లి వెంకన్న, మచ్చ గోపాల్ తదితరులు ఉన్నారు

# తెలంగాణకు కెసిఆర్ ముమ్మాటికి కలుపు మొక్కనే



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం

తుంగతుర్తి,నవంబర్ 20, నిజం చెపుతాం

తెలంగాణకు కెసిఆర్ ముమ్మాటికి కలుపు మొక్కనేనని, మాజీ ఎమ్మెల్యే కిషోర్ చీర కట్టుకొని బస్సు ఎక్కితే అభివృద్ధి తెలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం ఎద్దేవా చేశారు బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన స్థానిక సి ఎస్ ఐ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాస్టర్లు సంఘస్థల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసుప్రభు అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇష్టారాజ్యంగా మాట్లాడితే కిషోర్ హీరో అయిపోతారని అనుకుంటున్నారని, ఇకపై గ్రామాల్లో తిరుగనీయబోమని హెచ్చరించారు. గ్రామాల్లోని పేద ప్రజల కోసం 200 యూనిట్లు కూచిత విద్యుత్తు ఇస్తూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి దేనిని అన్నారు. నియోజకవర్గంలోని దళిత ప్రజలకు ఏ ఒకరు కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోని పెంచిన చరిత్ర కిషోర్ కు లేదని అన్నారు. దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసిన నీచ చరిత్ర కిషోర్ దేనని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ఇసుక దందా పేరుతో కోట్లు గడించారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల గ్రామ శాఖ అధ్యక్షులు కలిసి ఎన్నికల్లో 52,000 మెజార్టీతో స్థానిక ఎమ్మెల్యే గెలిపించాలని, నిన్ను పాతాళ లోకానికి తొక్కిన నీకు బుద్ధి రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనుఖ్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పట్ల శంకర్, నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, కొండ రాజు,మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, వంగాల దాసు, మిర్యాల జనార్ధన్, మిరియాల శ్రీను, చింతకుంట్ల హరీష్, మడిపెద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు...

## కంది సాగు లో డ్రోన్ పిచికారి



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 20 నిజం చెబుతాం:

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శిక్షణ పొందుతున్న వ్యవసాయ విద్యార్థినిలు బుధవారం పాండు అనే రైతు పొలంలో కంది పంటలో డ్రోన్ స్ప్రేను పరిశీలించడం జరిగింది. ఏరీస్ సొల్యూషన్స్ కంపెనీ నుండి బండారు వెంకటేశ్వర్లు డ్రోన్ వ్యాపారం మొదలుపెట్టారు. ఎకరానికి ఒక ట్యాంక్ పడుతుంది.అలా మూడు ఎకరానికి మూడు ట్యాంక్ చొప్పున పడుతుంది.ఒక్క ట్యాంక్ ధర 500 పడుతుంది. ఈ కంది సాగులో ఉప్పయోగించిన రసాయనాలు మార్కెట్ పేరు తో ఉన్న సాఫ్,నాగార్జున బొరొవిన్, ఆక్వా స్ప్రే,అగ్రి82 250గ్రా%శ్రీశ్రీ% ముప్పై లీటర్ల నీటిలో కలిపి డ్రోన్ సహాయంతో పిచికారి చేయడం జరిగింది.పురుగుమందుల పిచికారీతో రైతులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. డ్రోన్లతో అలాంటి ప్రమాదం లేదు. అలాగే కూలీల సమస్య ఉండదు. శిలీంద్రనాశినులు, కలుపు నివారణ మందులు చల్లుకోవచ్చు.

స్ప్రేయర్లతో ఎకరాకు 200 లీటర్ల నీరు అవసరమైతే... డ్రోన్తో తో 10 లీటర్లు సరిపోతుంది.చేతిపంపుతో రెండెకరాల్లో పిచికారీకి అయిదారు గంటలు పడుతుంది. డ్రోన్తో అయిదారు నిమిషాల్లోనే ఎకరా పూర్తవుతుంది.మొక్క అడుగు నుంచి పైవరకూ తడుస్తుంది. వీటితో నేలలో తేమ, చీడపీడల తీవ్రత తెలుసుకోవచ్చు. డ్రోన్ సాంకేతికం రైతులని ఆకర్షిస్తుంది.దీని ద్వారా కూలీ ఖర్చు తగ్గుతుంది.సమయం ఆదా అవుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాండు, హీర్య వ్యవసాయ విద్యార్థినిలు సి.హెచ్ ఐశ్వర్య, కె.అక్షయ, మం.అక్షిత, వి.అమూల్య, ఎల్. భావణ, కె.భవాని, కె. భవ్య, పి. దీక్షిత, కె. దీప్తి ప్రియ, కె . డెలీన, కె.స్నేహ, కె.దివ్య శ్రీ, ఎ.గీతిక, వి.లలిత, యం.దుర్గ శ్రీ, డి.హ్రితిక, పి .కీర్తన పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా మండల పూజ నిర్వహించిన స్వాములు.

పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



నేరేడుచర్ల, నవంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్ ):

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వాముల మండల పూజా మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో, అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పాత రామాలయం నుండి కళశాలను మేళ తాళాల నడుమ ఊరేగింపుగా -దేవాలయానికి తీసుకవచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీటంపైన అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి 18 మెట్లు నిర్మించారు. గురుస్వాములు చిన్నపల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీను. ఐల శ్రీనులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పంచామృత అభిషేకం, హోమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. జాన్ పాడు గురుస్వామి కొత్తరువెంకటేశ్వర్లు,శ్రీనివాస్ అయ్యా గారు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో -అయ్యప్ప భక్తులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకొణతం చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్లు నాగవేణి, సాయి, లలిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీదర్, వల్లంశెట్ల రమేశాబాబు, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేశ్ రెడ్డి సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, కొణతం సత్యనారాయణ రెడ్డి ఆదిరెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ జయబాబు, లక్ష్మీరెడ్డి, కిషోర్, పుర్ణ చంద్రా రెడ్డి ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి సతీష్ స్వామి శంకర్ రెడ్డి, గణేశ్ రెడ్డి వీరారెడ్డి ఉన్నారు.

## రామ్ కో సిమెంట్ డీలర్ గిరి యాదవ్ బీమా చెక్కును నాగయ్య కుటుంబ సభ్యులకు అందజేత.



నేరేడుచర్లనవంబర్ 20( నిజం చెపుతాం న్యూస్) :

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన సూతారి మేస్త్రీ మామిడి నాగయ్య ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా రామ్కో సిమ్మెంట్ వారు అందించిన రూ.1లక్ష ప్రమాద బీమా చెక్కును బుధవారం నేరేడుచర్ల రామో కో సిమ్మెంట్ డీలర్ గిరి బాధిత కుటుంభానికి అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ సేల్స్ ఆఫీసర్ శంకర్, టెక్నికల్ ఇంజనీర్లు బాలకృష్ణ, ఇమ్రాన్, పలువురు సూతారి మేస్త్రీలు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

అనంతగిరి,నవంబర్ 20 (నిజం చెపుతాం)

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గమ ఆదేశాల మేరకు కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి , ఎస్సై నవీన్ కుమార్ , కోదాడ షీ టీమ్స్ ఏఎస్ఐ కృష్ణమూర్తి , మండల కేంద్రములోని సనా ఫార్మసీ కళాశాలలో లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. సీఐ రజితా రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు,%ఖూ% వివరాలు ఇతరులకు తెలపవద్దు, అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం నందు సనా ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ గోపిరెడ్డి, షి టీమ్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గోవింద్, కానిస్టేబుల్ యాకూబ్, మహిళ కానిస్టేబుల్ సాయి జ్యోతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య,నాగార్జున,గురులింగం,చారి, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్ పిల్లలు కు తల్లిదండ్రులువాహనాలు ఇవ్వొద్దు

పిల్లలను ప్రమాద పడిన పడేస్తూ తప్పు దోవలు పట్టించు వద్దు.

ఎస్ పి. సన్ ప్రీత్ సింగ్.

పాలక వీడు నవంబర్ 20 (నిజం చెపుతాం న్యూస్):

పోలీస్ స్టేషన్ ల తనిఖీల్లో భాగంగా బుధవారంపాలకవీడు పోలీసు స్టేషన్ లను జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు పరిసరాలు, రికార్డ్స్, నేరాల నమోదు, కేసుల దర్యాప్తు, కోర్టు ఫైల్స్ పరిశీలించారు. నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు తనిఖీ చేశారు. ఎస్ పి .మాట్లాడుతూ.. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దు ప్రమాదాల బారిన పడకుండా చూడాలినిత్యం వాహనాల తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయాలి అన్నారు. ప్రజలకు బరోసా కల్పించేలా కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహించాలి ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు కల్పించి, వారితో మర్యాదగా ప్రవర్తించి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అక్రమ రావణా చేసే వారిపై, పాత నేరస్తులపై నిఘా ఉంచాలి పోలీసులకు తెలిపినారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సిఐ చరమంద రాజు పాలక వీడు ఎస్సై లక్ష్మీనరసయ్య పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు మండలానికి అంతరాష్ట్ర సరిహద్దు ఉన్నందున కృష్ణ పట్టి సరిహద్దు వెంట నిఘా పటిష్టం గా ఉంచాలని ఎస్సై పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.

## ఆరు గ్యారంటీ ల అమలు కై కళా జాత ప్రదర్శన

పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 20 నిజం చెబుతాం:

పెన్ పహాడ్ మండల పరిధిలోని పెన్ పహాడ్ దుపహాడ్ లింగాల గ్రామాలలో ప్రజా పాలనకు ఏడాది పాలన పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల ప్రకారం జిల్లా లోనీ నాలుగు నియోజక వర్గాలలో రెండు నియోజక వర్గాలకు ఒక టీమ్ గా ప్రతి మండలం మూడు నుంచి ఐదు గ్రామాలలో కళా జాత ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు టీమ్ లీడర్ వేముల శ్రవణ్ చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన లో ఆరు గ్యారంటీలలో ప్రతి మహిళ ఉచిత బస్ ప్రయాణం చేయడం తో ప్రతి మహిళ కండ్ల లో ఆనందం కనబడుతుందని తెలిపారు ప్రతి మహిళకు ఐదు వందల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందించడం జరుగుతుందని అర్హులైన పేదలకు ఐదు లక్షల రూపాయల తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయడం జరుగుతుందని రైతులకు రైతు భరోసా పేరుతో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు గృహ జ్యోతి పథకం తో ప్రతి ఇంటికి రెండు వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు స్కిల్ యూనివర్ సిటి తో రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు తెలంగాణ సాంస్కృతిక సారథి కళా కారులు పల్లెల లక్ష్మణ్ గంట భిక్ష పతి పల్లెల రాములు కుందమల్ల నాగలక్ష్మి ఒంటె పాక ప్రియంక నెమ్మాది స్రవంతి మేడి ప్రియ దర్శిని మేడి ఇందిర ఆయా గ్రామాల కార్యదర్శి లు నాగరాజు స్వప్న జానయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్.



మహబూబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20,( నిజం న్యూస్). మహబూబాబాద్ నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్యాల పరిధిలోని అమన్ గల్ ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ ( సబ్ సెంటర్) ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్, జి మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు, స్టాఫ్ సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే లాగా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలను ట్యాగ్ ఫెసిలిటీస్ కి పంపించాలని, 102 వాహనాన్నివినియోగించుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదుసంవత్సరాలలోపు అందరికీ 100% అయ్యేలాగా చూడాలని, గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో చేయాలని, రెండు వారాల మించి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించాలని క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి ఆరు నెలల వరకు మందులు వాడినచో నయమవుతుందని అన్నారు. రికార్డులను పరిశీలించడం అన్ని ఆన్లైన్ లో అయ్యేటట్టుగాచూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఐకెపి, సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20,( నిజ%శీ% న్యూస్)మహబూబాబాద్ జిల్లా లోని గూడూరు మండలం, అయోధ్య పురం, గూడూరు, కేసముద్రం మండలం, ఉప్పరపల్లి, కోరుకొండపల్లి క్రాస్ రోడ్, కేసముద్రం, కలవాల గ్రామాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ, గిరిజన కార్పొరేషన్, ఐకెపి, సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ సూచనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని, ఓపి ఎమ్మెస్ ఆన్లైన్ విధానం ద్వారా రైతుల వివరాలను నమోదు చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహకులు ఇన్చార్జులు ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలన్నారు, కలెక్టర్ వెంట సెంటర్ నిర్వాహకులుమహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.



# లగచర్ల గిరిజన బాధితులను తక్షణమే విడుదల చేయాలి



తొర్రూరు నవంబర్ 20(నిజం చెప్పుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీ ఏర్పాటుపై అన్యాయంగా అరెస్టు చేసిన గిరిజన రైతులను తక్షణమే విడుదల చేయాలని బుధవారం సేవాలాల్ సేనా తోరూర్ మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని దుబ్బ తండ గ్రామ శివారు భీముడు తండాలో నిర్మించే దుర్గామాత ఆలయ సమీపంలో ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం కంపెనీల పేరుతో గిరిజనా రైతులపై దాడులు చేస్తుందని, వారి భూములను లాక్కొని రోడ్డున పడేయాల చూస్తే ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. పరిశ్రమల స్థాపనకు గిరిజన భూములే కనిపిస్తున్నాయా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు బడా బాబులు ఆక్రమించుకున్న భూముల పైన సర్వే చేసుకొని నిర్మించాలని డిమాండ్ చేశారు. లగచర్లలో నిర్మించే ఫార్మా కంపెనీతో గిరిజన రైతులు భూములు కోల్పోవడంతో పాటు దాని నుండి వచ్చే వ్యర్థాలతో తమ ప్రాణాలు పన్నంగా పెట్టాల్సి వస్తుందని గిరిజనరైతులు ఆందోళన చేస్తున్నారని, వారి న్యాయమైన సమస్యను పరిష్కరించకుండా అక్రమంగా అరెస్టు చేసి కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. లగచర్ల గిరిజన రైతులకు తెలంగాణలోని గిరిజన లోకమంతా అండగా ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం కోసం దళిత గిరిజనులకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అక్రమంగా అరెస్టైన గిరిజన రైతు సోదరులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సేవాలాల్ సేనా ఆధ్వర్యంలో గిరిజనులంతా ఏకమై ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరుగనీయమని హెచ్చరించారు.

# శాంతి భద్రతకు స్థానికులు సహకరించాలి

## -తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్



తొర్రూరు నవంబర్ 20(నిజం చెపుతాం)శాంతి భద్రతకు స్థానికులు సహకరించాలని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ కోరారు.ఆల్ ఇండియా బేడ బుడగ జంగం ప్రధాన కార్యదర్శి,దళిత రత్న అవార్డు గ్రహీత తూర్పాటి పాండు ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల సంఘం నాయకులు బుధవారం డిఎస్పి కృష్ణ కిషోర్ ను స్థానిక డిఎస్పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ శాంతి భద్రతకు స్థానికులు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. తొర్రూరు ను నేర రహిత డివిజన్ గా తీర్చి తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు పస్తం హుస్సేన్, కె. గురువయ్య, కొండపల్లి శేషాద్రి, చిల్లా గురువయ్య,గంధం వెంకటేశ్వర్లు, కిన్నెర వెంకన్న,కె. లక్ష్మీనరసింహ,కె.పెద్దబాబు,ఆర్. రమణ,ఆర్.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదన ముఖ్యం కాదు...

# పకృతి అందాలను తిలకించి ఆయుషును పెంచికోండి

## - మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర పంచాయత మంత్రి దనసరి అనసూయ సీతక్క.



ఏటూరునాగారం(లక్నవరం) నవంబర్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ములుగు జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామం లక్నవరం జలాశయంలో రూ. 7 కోట్ల వ్యయంతో 3 ఎకరాల విస్తీర్ణంలో టీజీటీడీసీ, ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన మూడో ద్వీపాన్ని (ఐలాండ్ ను?) ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పర్యాటక శాఖ కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాలో రామప్ప, లక్నవరం లాంటి సరస్సులు ఉండటం పాటు దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతర ఇక్కడి జిల్లాకు గుర్తింపు తెచ్చి పెడుతుందని అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని, పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులకు పెద్దపేట వేస్తున్నామని పేర్కొన్నారు.ఐలాండ్ అనుభూతి పొందేందుకు అండమాన్, మాల్దీవులు లాంటి సుదూర ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తెలంగాణలో కూడా ఇలాంటి ఓ అందమైన టూరిజం స్పాట్ ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన మాల్దీవులు, శిమ్లా, మున్నార్ వంటి ప్రాంతాలను తలపించేలా ఈ ద్వీపాన్ని సుందరీకరించారని చెప్పారు. చూసినంత దూరం నీరు, చుట్టూ పచ్చని కొండలు మధ్యలో 12 దీవులతో ప్రకృతి అందాలను కలబోసుకున్న లక్నవరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలిపారు.దేశంలో ఎక్కడి లేని విధంగా మన రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఇక్కడి ఐలాండ్ ప్రాంతాలు చెప్పు దగ్గవిగా ఉన్నాయని అన్నారు. లక్నవరం సరస్సులో 12 ద్వీపాలు ఉండగా ఇప్పటికే రెండు ద్వీపాలలో కాటేజ్ ల నిర్మాణం పూర్తి పూర్తి చేయగా మూడవ ద్వీపంలో చూడముచ్చటగా కాటేజ్ ల నిర్మాణం పూర్తి చేయగా దానిని నేడు అంకురార్పణ చేస్తున్నామని అన్నారు. ఫ్రీకోట్స్ సంస్థ మూడు ఎకరాల స్థలంలో అన్ని వసతులతో నిర్మాణ పనులు పూర్తి చేశారని, ఐదు సంవత్సరాల పాటు సంస్థ వారి ఆధ్వర్యంలో పర్యాటకులకు వసతులు కల్పిస్తారని అన్నారు. వచ్చే ఆదాయంలో సంస్థ వారు పర్యాటక శాఖకు పదిహేను శాతం నిధులు ఇస్తారని, ఐదు కాటేజీల వద్ద కాటేజీల ముందు అనుసంధానం చేస్తూ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని పర్యాటకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి డబ్బులను వృధా ఖర్చు చేసుకోకుండా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి ఉల్లాసాన్ని పొంది తమ ఆయుష్షను పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వాని 250 కోట్ల రూపాయలు కేటాయించాలని విన్నవించడం జరిగిందని, హైదరాబాదులో ముఖ్యమంత్రి మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్న విధంగానే రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సుందరీకరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం చిన్నదని సంపాదనే ధ్యేయంగా కాకుండా పకృతి అందాలను వీక్షించి మనసుకు ఉల్లాసం కలిగించాలని అన్నారు. లక్నవరం అటవీ ప్రాంతంతో కూడి ఉండటంతో పాటు గుట్టలు, ఎటు చూసినా నీటి ప్రాంతం నీటి ప్రాంతాల్లో ద్వీపాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయనన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చొరవ చూపుతున్నారని, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ 100 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యటించిన ప్రతి ఒక్కరికి 30 శాతం ఆయుష్ పెరుగుతుందని అన్నారు. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పర్యాటకులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు. పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో పర్యాటక ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, పిపిబి మాడల్ తరహాలో పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దామని అన్నారు.మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలలో పర్యాటక ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చింత చెట్టు పై నుంచి కిందపడి వ్యక్తి మృతి



గోపాల్పేట మండల్ రిపోర్టర్ తేదీ 20 నవంబర్ (నిజం చెబుతం) చింత చెట్టు పైనుంచి పడి మృతి చెందిన కొరమోని లక్ష్మయ్య (60)ఘటన గోపాల్ పేట్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.మండల పరిధిలో ఉన్న చింతచెట్టు ఎక్కి చింత కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి క్రింద పడ్డాడు.తలకు తీవ్ర గాయాలు కావడంతో వనపర్తి జిల్లా ఆసుపత్రి కి వెళ్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు.ఇట్టి విషయం తెలుసుకున్న గోపాల్ పేట్ స్థానిక కాంగ్రెస్ నాయకులు టౌన్ అధ్యక్షులు శివన్న,ఉమ్మడి గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా సత్యశీలా రెడ్డి గారి సమాచారం ఇవ్వగా వారు గౌరవ వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే మానవత దృక్పథంతో స్పందించి మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు.ఇట్టి ఆర్థిక సాయం టౌన్ అధ్యక్షులు శివన్న చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న, ఉపాధ్యక్షులు మంగదొడ్డి నాగ శేషు యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్,మాజీ ఎంపీపీ శేఖర్, కేతేపల్లి వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ మేస్త్రి బాలయ్య,జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్ టి ఐ చైర్మన్ కొంకి రమేష్ ,బ్యాగారి శాంతయ్య, కవెల రాములు,కొంకలి రవి,కర్రోళ్ల శ్రీరాములు,కొంకలి వెంకటేష్ ,గొల్ల పుల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



రేవల్లి మండలం రిపోర్టర్ నవంబర్ 20 (నిజం చెపుతాం) ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు రేవల్లి మండలం చెన్నారం గ్రామంలో సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.లబ్ధిదారులు,వంగ సంధ్యారాణి,బి.అంజలి బీమ్ పావు నాగశేషిలబ్ధిదారులకు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిఆదేశాల మేరకు రేవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలుసోషల్ మీడియా కన్వీనర్ కోడిగంటి రాంచందర్ ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో బాదేపల్లి సురేష్ గౌడ్ గుంటి సురేందర్ బందెల శ్రీనివాస్ రెడ్డి కిల్లె బీరయ్య గుణగంటి వెంకటస్వామి శనివిళ్ళ సాయిరాం రెడ్డి బందెల రవీందర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు

# వరి ధాన్యంలో తేమశాతం నిర్దేశించి లోడ్ చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం)బుధవారం శ్రీరంగాపురం మండల పరిధిలో శ్రీ రంగాపూర్, నాగరాల గ్రామాల్లో, పెబ్బేరు మండల పరిధిలోని చెలిమిళ్ల లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు.కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. పీపీసీ ఇంచార్జిలు సన్న రకం ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. రైస్ మిల్లులను సందర్శించిన కలెక్టర్,శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అల్ హాజీ ఆగ్రో ఇండస్ట్రీస్, పెబ్బేరు మండల పరిధిలోని శ్రీ సప్తగిరి ఇండస్ట్రీస్ ను కలెక్టర్ సందర్శించారు.పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయం పై ఆరా తీశారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం తేమ శాతం సరిగ్గా ఉంటుందా లేదా అని చెక్ చేశారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా ట్రక్ షీట్ పత్రాన్ని ఫోటో తీసి పిపిసికి పంపాలని సూచించారు. వారు ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే రైతులకు నగదు అందడంలో ఆలస్యం అవుతుందని చెప్పారు. కాబట్టి రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకున్నట్లుగా ట్రక్ షీట్ ఫోటో పంపాలన్నారు.ఎఫ్ సి ఐ కి ఇవ్వాల్సిన పెండింగ్ సీఎంఆర్ త్వరగా అప్పగించాలన్నారు. సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తాసిల్దార్ మురళి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, వ్యవసాయ అధికారులు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# 21వ సారి రక్తదానం చేసిన వేలేరు ఉపసర్పంచ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్దాంహుస్సేన్



## - రక్తదానం ప్రాణాదానంతో సమానం
## - రక్తదానం చేయండి ప్రమాదాల బారిన పడిన ప్రాణాలను కాపాడండి సద్దాంహుస్సేన్

వేలేరు నవంబర్ 20(నిజం న్యూస్ )ఈ రోజు మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం నస్పూర్ గ్రామానికి చెందిన పేషెంట్ కృష్ణా కి అత్యవసరంగా %ూ%ంపాజిటివ్ బ్లడ్ అవసరం ఉండగా రక్తదాత సద్దాంహుస్సేన్ గారిని ఫోన్లో ఐక్య తల్లితండ్రుల సంఘం రక్తదాతల విభాగం వారు ఆర్గనైజర్ మోతే కృష్ణ సంప్రదించగా వెంటనే స్పందించి సద్దాం హుస్సేన్ సొంత ఖర్చులు భరించి వరంగల్ %వీ+వీ% ఆసుపత్రి వెళ్లి %ూ%ం పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. సద్దాంహుస్సేన్ కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. సేవ చేయాలంటే ధనమే అవసరం లేదు, సహాయం చేసే గుణం ఉంటే చాలు రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని సద్దాంహుస్సేన్ తెలిపారు.

# కొత్త భవనంలోకి ప్రథమ చికిత్స కేంద్రం మార్చాలి: ఏ ఎన్ మ్ లలిత



రేవల్లి మండల రిపోర్టర్ 20 (నిజం చెపుతాం) చెన్నారం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన రేవల్లి మండల అధ్యక్షులు వాడల పర్వతాలు కు గ్రామంలో ఉన్న ప్రథమ చికిత్స భవనం శితిలావస్థకు చేరుకుంది, కొత్త భవనంలోకి మార్చండి అని ఏఎన్ ఎం లలిత వాడల పర్వతాలు కు విన్నవించుకున్నారు పాత భవనాన్ని ఆయన పరిశీలించి కొత్త భవనంలోకి మార్చడానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విదంగా చూస్తానని వివరించారు కార్యక్రమంలో బాదేపల్లి సురేష్ గౌడ్ గుంటి సురేందర్ బందెల శ్రీనివాస్ రెడ్డి కిల్లే బిరయ్య గుణగంటి వెంకట్ స్వామి బందెలా రవీంద్రారెడ్డి పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా డిసిఆర్బి డీఎస్పీగా ఉమామహేశ్వర్

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం)బుధవారం రోజు వనపర్తి డిసిఆర్బి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉమామహేశ్వర్ జగిత్యాల జిల్లా మెట్టుపల్లి డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చారు.

## శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టర్ సతీసమేతంగా శ్రీరంగాపురం లోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో కలెక్టర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణంలో కలియతిరిగి పరిసరాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకారం ఉంటుందని తెలిపారు. ఆలయంలో ఉన్న మ్యూజియంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్స్ ను తిలకించారు. ఆలయానికి సమీపంలో ఉన్న సర్వ వర్గ సామూహిక భవనం, టూరిజం గెస్ట్ హౌస్ ను కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. అతిథి గృహంను బాగు చేసి వెంటనే వాడుకలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సామూహిక భవనానికి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి వాడుకలోకి తీసుకురావాలన్నారు.తహసీల్దార్ మురళి, ఆలయ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత...

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం) రోడ్డు ప్రమాదాలకు కారణం అవగాహన రాహిత్యం.కళాశాలల్లో టీవ్ టీజింగ్,పాల్పడితే కఠినచర్యలు.రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని,ట్రాఫిక్ నిబంధనలు వాహనదారుల సౌకర్యం, రోడ్డు ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసినవని, ప్రతిఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలనిజిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు వనపర్తి జిల్లా కేంద్రంలోని రావుస్ జూనియర్ కళాశాలలో వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఉల్లంఘన అవగాహన కార్యక్రమంలో వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలకు అనేక రకాల కారణాలుంటాయని ఇందులో ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం లాంటివి ప్రధాన కారణాలని చెప్పారు.అలాగే జిల్లాలో చాలా మంది వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎస్పీ గారు అన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించడం నేరం. వాహనం నెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలి.నెంబర్ ప్లేట్ పై అసభ్యకరమైన రాతలు రాయడం, నెంబర్ కనిపించకుండా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తాము.వాహనాలకు నెంబర్ ప్లేట్ పెట్టకపోవడం వలన నేరగాళ్లకు అవకాశం కల్పించిన వారమవుతామని ప్రజలు



గుర్తించాలి.మైనర్లు వాహనాలు నడిపితే, సంబంధిత కుటుంబ పెద్దలపై కేసు నమోదు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తప్పించుకునే ప్రయత్నంలో మరిన్ని ఇబ్బందులు తప్పవు. విద్యార్థులు ప్రయాణం సాఫీగా సాగడానికి రోడ్లపై నిలబడి విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు ప్రతిఒక్కరు సహకరించాలి.వాహనాలపై ప్రెస్, పోలీసు పేరిట స్టికర్స్ పెట్టుకునేవారిని గుర్తించేందుకు త్వరలోనే స్పెషల్ డ్రైవ్. తల్లిదండ్రులు తమ పిల్లల జీవన శైలిపై కుటుంబ పెద్దలు దృష్టి పెట్టడం వలన పలు అనర్థాలను నివరించుకోవచ్చు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కఠిన తీసుకుంటామని తెలిపారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు విద్యార్థినిలు నేటి కాలంలో ప్రేమ పేరుతో మోసపోవడం,ఆత్మహత్య లు చేసుకోవడం, సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం,భవిష్యత్తు



నాశనం చేసుకోవడం జరుగుతుంది. కావున విద్యార్థినిలు విద్యార్థి దశలో ప్రేమ,సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకుని చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. చలామంది విద్యార్థులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి చదివి మేధావులైన వారు ఈ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. షీ టీమ్‌లు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, ఎం, క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఆర్ఎస్సై, సురేందర్,ట్రాఫిక్ ఏఎస్సై, నిరంజన్, రావుస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, రాంకుమార్, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### - ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం)కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక,అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అడ్వకేట్ వేమారెడ్డి గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీ కేంద్రంలోని మరియు మండల పరిధిలోని గ్రామాల్లో పలు సమస్యలపై మరియు అభివృద్ధి పట్ల మాట్లాడారు,అయిజ పట్టణ కేంద్రంలో ముఖ్యంగా నూతనంగా నిర్వహిస్తున్న 30 పడకల ఆసుపత్రిని పరిశీలిస్తు ఈ ఆస్పత్రిలో వైద్యులు వైద్యం ఎలా నిర్వహిస్తున్నారో రోగులను అడిగి తెలుసుకున్నారు,అనంతరం వైద్యులతో మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు సరైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే స్థానికులు స్థానిక శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవస్థానం వెనకాల ఉన్న దర్గా సమీపంలో వాగు పై వంతెన నిర్మించాలని వారు కోరగా దానికి వారు స్పందిస్తూ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి నిధులు సమకూర్చి వంతెన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన వారితో తెలిపారు.అనంతరం కాంగ్రెస్ ముఖ్య నాయకులు కిష్టాపురం గ్రామానికి చెందిన తూర్పుంటి గొల్ల మద్దిలేటి ఎమ్మెల్సీ చల్లా ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ జిల్లా గ్రంథాల చైర్మన్లు, సింగిల్ విండో అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్లు,కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబెర్స్, మాజీ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీలు ,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చలో లఘుచర్ల...!

### - మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ నుండి లఘుచర్లకు బయలుదేరిన గిరిజన నాయకులు.

కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 20 ( నిజం చెపుతాం ):- లఘుచర్లలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి కడ్తాల్, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల నుండి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు లగచర్లకు బయలుదేరారు. అల్లుడి స్వలాభం కోసం అమాయకపు గిరిజనుల నుండి భూములు లాక్కోవడానికి గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి అనేక రకాల ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయం జరుగుతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మొన్న లఘుచర్లలో ఎస్టీ కమిషనర్ బృందం పర్యటిస్తే వారిని కల్వకుండా పోలీసులు అడ్డుకున్నారని, అన్యాయం పై ప్రశ్నిస్తే అమాయకపు గిరిజనులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. లగచర్లలో గిరిజనుల పై జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రస్థాయి గిరిజన మంత్రులు, నాయకులు, గిరిజన సంఘాలు స్పందించాలని కోరారు. రేవంత్ సర్కార్ గిరిజనుల పై ఇదే రకమైన ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా రోజుకొక విధంగా నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు. లఘుచర్లలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకునేందుకు వారిని కలవడానికి కడ్తాల్ నుండి గిరిజన నాయకులు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మాడుగులు మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మాజీ ఎంపిటిసి నాగులు, మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ సర్పంచ్ లు తులసి రామ్ నాయక్,లోకేష్ నాయక్,హరిచంద్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రమణ, శారద పాండు, మాజీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్, శ్రీను నాయక్,అంజి నాయక్,మోతిలాల్ నాయక్,శ్రీను నాయక్,జగన్ సక్రు నాయక్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ %d% టాస్క్ - సి .ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం. - రెండవ రోజు కొనసాగిన ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన.

కల్వకుర్తి ఆమనగల్ ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 20 ( నిజం చెపుతాం ):ఆమనగల్ ప్రభుత్వ దవాఖానా సూపరిండెంట్ తిరుపతి రెడ్డి కంటి వైద్య నిపుణులు డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ నిస్వార్థ సేవ చేస్తూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం కొనియాడారు.వీరితో పాటు శిబిరాన్ని సందర్శించిన ఫౌండేషన్ ఎగిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూనియోజకవర్గ ప్రాంత ప్రజల కోసంఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిభిరం.ఈనెల(నవంబర్) 27వ తేది వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు కొనసాగుతుందని రెండవ రోజు విజయవంతంగా కొనసాగిన ఉచిత



కంటి శిబిరంలో రెండవ రోజు సాయంత్రానికి 360 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా దాదాపు 250 మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని,30 మంది పేషంట్లు రెండవ రోజు కంటి శుక్లాల సర్జరీకి సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు.ఇంకా ఏడురోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ ప్రభుత్వ దవాఖానా సూపరిండెంట్ ట్ తిరుపతి రెడ్డి,



డా.చంద్ర శేఖర్ తో పాటు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ ప్రసాద్ రెడ్డి ,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లయ్య,మల్లేష్ నాయక్,కొండల్ యాదవ్,రమేష్ నాయక్,కొండల్ రెడ్డి,రఘు,యాదయ్య,శేఖర్,శ్రీపతి, రవి యాదవ్,అభినవ్ రెడ్డి,శ్రీను,మహేష్,మల్లేష్ నాయక్,కళ్యాణ్,భాస్కర్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో ఎన్యుమరెటర్లకు కుటుంబ వివరాలు వివరిస్తున్న జిల్లా కలెక్టర్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం) ఇంటింటి సర్వేలో భాగంగా బుధవారం మర్రికుంటలోని కలెక్టర్ బంగ్లాలో సర్వే నిర్వహించగా అందులో నివాసం ఉంటున్న జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఎన్యుమరెటర్లకు కుటుంబ వివరాలు వెల్లడించారు.వనపర్తి మున్సిపాలిటీలోనీ వార్డు నెంబర్ 10 లోని ఎన్యుమారెటర్ ఎన్యుమరెటర్ బ్లాక్ 40/బీ లో నివాసం ఉంటున్న జిల్లా కలక్టర్ ఎన్యుమరెటర్ గోవింద్ అడిగిన అన్ని ప్రశ్నలకు కుటుంబ వివరాలతో పాటు స్థిరాస్తి, చరాస్థి వివరాలు, వార్షిక ఆదాయం వంటి అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చి ఫారం పూర్తి చేయించారు. ఎన్యూమరెటర్ గోవింద్ తో పాటు సూపర్వైజర్ సరస్వతి సైతం సర్వే సందర్భంగా ఉన్నారు

## కొత్త కోట లో మాజీ మంత్రి హరీష్ రావు కు బారసా శ్రేణుల ఘన స్వాగతం...




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు లాగచర్ల సంఘటనకు సంబంధించిన విషయాలను నేడు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రతిక్ జైన్ ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,వ్యవసాయ కార్పొరేషన్ చైర్మన్ కోదండ రెడ్డి,ఎస్టి కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కలిసి లాగచర్ల ఘటన సంబందించిన విషయాలను కలెక్టర్ ప్రతిక్ జైన్ ని అడిగి తెలుసుకొని కలెక్టర్ కార్యాలయం నుండి లాగచర్ల గ్రామానికి వెళ్లడం జరిగింది.

## 19 వ వార్డు లొ ఘనంగా గందోత్సవం...

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 20 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని 19 వ వార్డు సుభాష్ నగర్ లొ హాజ్రత్ సయ్యద్ జిందా మధార్ షా ఔలియా దర్గా యందు ఘనంగా గంధం నిర్వహించారు. దర్గా యందు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి గాందోత్సవం లొ కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, నాయకులు సాదిక్,కౌన్సిలర్ తాహీర్,షకీల్, అలీం, సోఫి, సుభాని,ఖయ్యుమ్,హిమాయత్, మాసూమ్, వార్డు సభ్యులు, యూవకులు పాల్గొన్నారు.



## కొత్త కోట లో మాజీ మంత్రి హరీష్ రావు కు బారసా శ్రేణుల ఘన స్వాగతం

కొత్త కోట మండల రిపోర్టర్ నవంబర్ 20(నిజం చెపుతాం దిన పత్రిక ) దేవర కద్ర నియోజకవర్గం పరిధి లోని పేదల తిరుపతి గా భావించే కురుమూర్తి స్వామి దర్శనం కు విచ్చేసిన మాజీ మంత్రి హరీష్ రావు కు కొత్త కోట పట్టణం లో బారసా నాయకురాలు కొత్త కోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక గారు ఘన స్వాగతం పలికి సాలూవా తో సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో బారసా నాయకులు గుంత మల్లేష్ మరియు మీరాసి పల్లీ విశ్వేశ్వర్ రెడ్డి మరియు బారసా శ్రేణులు పాల్గొన్నారు



## ఓజేటి సెంటర్ లను సందర్శించిన ప్రిన్సిపాల్ రామిరెడ్డి...



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 20 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన వొకేషనల్ విద్యార్థులు ఆన్ జాబు ట్రైనింగ్ (ఓజే టి )లో భాగంగా వివిధ ఓజేటి సెంటర్లలో ట్రైనింగ్ పొందుతున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి సందర్శించడం జరిగింది. సీనియర్ లెక్చరర్స్ రమాకాంత్ ,శ్రీనివాస్ రెడ్డి పర్యావేక్షణలో విద్యార్థుల యొక్క పనితనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల వొకేషనల్ విద్యార్థులు చదువుతో పాటుగా చక్కటి క్రమశిక్షణతో ఆన్ జాబ్ ట్రైనింగ్ లో మంచి ప్రతిభను కనబరుస్తు వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు.ఓజేటి సెంటర్లను సందర్శించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణయ్య, లైబ్రేరియన్ లక్ష్మీ కాంత్ సాగర్, సదానందం గౌడ్, విద్యార్థులు సయ్యద్ కలీం,ప్రభు కుమార్,ఉమామహేశ్వర్, హేమంత్ రెడ్డి,ముజాఫర్, జానీ బాబా మొదలైన వారు పాల్గొన్నారు.

# జే ఎన్ టి యు విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు



రామగుండం నవంబర్ 20. (నిజం చెపుతాం) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో సేకరించిన వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడానికి, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు, సెంటెనరీ కాలనీ లోని మంథని జె ఎన్ టి యు ఇంజనీరింగ్ విద్యార్థులకు శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.సర్వే ఫారమ్ లో భర్తీ చేసిన వివరాలను ఆన్ లైన్ లో ఎలా నిక్షిప్తం చేయాలో జె ఎన్ టి యు ఇంజనీరింగ్ కళశాలకు చెందిన 175 మంది విద్యార్థులకు హైదరాబాద్ లో శిక్షణ పొంది వచ్చిన రామగుండం నగర పాలక సంస్థ సిస్టమ్ మేనేజర్ సుధాకర్, డెమో ద్వారా కాలమ్ వారీగా వివరించగా సిస్టమ్ అసిస్టెంట్ శ్రావణ్ ,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ యుగాంత్ సహకరించారు.ఆన్ లైన్ నమోదు ప్రక్రియ, సమన్వయ అధికారులుగా రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, సూపరింటెండెంట్ ఆంజనేయులు,సీనియర్ అసిస్టెంట్ వసుధ,హెల్త్ అసిస్టెంట్ కిరణ్,సీనియర్ అకౌంటెంట్ రవితేజ లను నియమించారు. సంబందిత వెబ్ సైట్ తెరుచుకున్న వెంటనే ఇప్పటివరకు పూర్తయిన సర్వే ద్వారా..సేకరించిన వివరాలను జె ఎన్ టి యు ఇంజనీరింగ్ విద్యార్థుల సహకారంతో,ఆన్ లైన్ నమోదు చేసే, ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తామని అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు పేర్కొన్నారు.

# పదవీ విరమణ పొందిన కార్మికులకు లాభాలలో వాటా ఇవ్వాలని వినతి పత్రం

రామగుండం నవంబర్ 20. (నిజం చెపుతాం) సింగరేణిలో పదవి విరమణ పొందిన కార్మికులకు దీపావళి బోనస్,లాభాల్లో వాటా ఇవ్వాలని కోరుతూ.. డైరెక్టర్ (పా) వెంకటేశ్వర రెడ్డికి,వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తేదీ: 20-11-2024. రోజున,తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం(ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో.. సింగరేణిలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు రావలసిన లాభాల వాటా,దీపావళి బోనస్, ఇవ్వాలని కోరుతూ.. డైరెక్టర్ (పా) వెంకటేశ్వర రెడ్డినీ ఇల్లందు గెస్ట్ హౌస్ లో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంలో తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం,(ఐ ఎఫ్ టీ యు) అధ్యక్షులు టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం,రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ మాట్లాడుతూ...సింగరేణి వార్షిక లాభాల్లో వాట ఇప్పటికే సర్వీస్ లో ఉన్న కార్మికులందరికీ పండగల ముందు చెల్లించారనీ,సర్వీసులో ఉన్న కార్మికులకు చెల్లించే ముందు రిటైర్డ్ కార్మికుల ను అస్సలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సింగరేణి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కూడా మాట్లాడకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. అన్ని విషయాలలో స్పందిస్తున్న సింగరేణి చైర్మన్ శ్రీ బలరాం నాయక్,ఎలాంటి ప్రకటన ఇప్పటివరకు చేయలేదన్నారు. రిటైర్డ్ కార్మికులంతా 30-40 సంవత్సరాలు సింగరేణిలో పనిచేసి, సింగరేణిలో ఉత్పత్తి లాభాలకు కారణమైన వారి సేవలను గుర్తించకుండా వారిని నిర్లక్ష్యం చేయడం సరైన విధానం కాదన్నారు.సింగరేణి కంపెనీ నష్టాల్లో లేదని వేలకోట్ల లాభాలు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ఒకవైపు ప్రచారం చేస్తుందనీ.కానీ రిటైర్డ్ కార్మికులకు చెల్లించేందుకు యాజమాన్యానికి మనసు ఎందుకు రావడం లేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు వెంటనే సింగరేణిలో పదవీ విరమణ పొందినకార్మికులకు లాభాల వాటా,దీపావళి బోనస్ వెంటనే చెల్లించే విధంగా ఏర్పాట్లు చేయాలనీ ఆ తేదీని ప్రకటించి రిటైర్డ్ కార్మికులందరికీ చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నారు. దీనికి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర రెడ్డి



స్పందిస్తూ.. త్వరలోనే వీరికి ఇచ్చే తేదీని ప్రకటిస్తామని త్వరలోనే రిటైర్డ్ కార్మికులకు లాభాల్లో వాట దీపావళి భవనస్సును ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# ఖీల వరంగల్ మండల నూతన కమిటీ ఎన్నుక బిర్రు మహేందర్ మాదిగ



వరంగల్ ప్రతినిధి నవంబర్ 20 నిజం చెప్పుతా%శీ% కిల వరంగల్ మండల కేంద్రంలోని ఎంకే ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన మండల కమిటీ ఎన్నిక ఈ కార్యక్రమానికి ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మరియు తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల రమేష్ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ ఉద్యమ చరిత్రను ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఆవశ్యకతను వివరించి ఆగస్టు 1న శ్ సుప్రీంకోర్టు తీపును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత ఏపీసిడి వర్గీకరణ అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకువచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగింది అన్నారు. నాలుగు నెలలు గడిచిన కూడా ఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కార్ మాదిగలపై కపట ప్రేమ చూపిస్తుంది మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము రానున్న రోజుల్లో ప్రతి గ్రామ గ్రామాన మండల జిల్లా రాష్ట్ర నాయకుల ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణం చేసి డిసెంబర్ 21న తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మందితో మాదిగల ధర్మయుద్ధం మహాసభ నిర్వహిస్తామని ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ తెలిపారు. నూతన కమిటీ. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సింగారపు గణేష్. అధికార ప్రతినిధి నలిగంటి విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి కోట చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు గొర్రె ప్రవీణ్ సదిరం అనిల్ కుమార్ ఎంఎస్పి అధ్యక్షులు బరిగెల. అధికార ప్రతినిధి ఇల్లందుల రాజు మండల యువసేన అధ్యక్షులు చిదురాల సుమన్ ఎంఎస్పి మండల అధ్యక్షులు సింగారపు శ్యాముల్ ఎన్నిక కావడం జరిగింది . ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కలకోట్ల రాజు మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పసునూరి టోనీ పసునూరి భాస్కర్ అఖిల్ తరుణ్ జానీ మనోహర్ రమేష్ పవన్ పాల్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి తదితరలు పాల్గొన్నారు

# కేటీఆర్ మానుకోట రాకను అడ్డుకుంటాం...

**- మానుకోటలో రాళ్ల దాడి ఘటన పునరావృతం కావద్దు.**
**- మెడికల్ కాలేజ్ పేరుతో గిరిజనుల భూములు గుంజుకున్న అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం.**
**- గిరిజన మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి జైళ్ళకు పంపించిన ఘనత మీది కాదా?.**
**- ప్రభుత్వ కార్యాలయాల పేరుతో గిరిజనుల భూములను కబ్జా చేసుకున్నది మీ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు కాదా?.**
**- అందులో మీ వాటా మీకు రాలేదా?.**
**- 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ఘనత మీది కాదా?.**
**- భూ కబ్జా చేయడానికి గిరిజన వార్డు కౌన్సిల్ అడ్డువస్తున్నాడని అతనికి చంపించిన ఘనత మీది కాదా?.**
**- 10 సంవత్సరాల కాలంలో కనీసం మంత్రులకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వని ఘనత మీది కాదా?.**
**బిఖబర్దార్ కేటీఆర్.**
**- గిరిజనులైన మేము వేలాది మందితో అడ్డుకుంటాం.**
**బోడ రమేష్ నాయక్.**
**లంబాడి హక్కుల పోరాట సమితి,జిల్లా అధ్యక్షుడు.**
**మహబూబాబాద్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20,( నిజ%శీ% న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో సెంటర్ వద్ద లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ, రేపు మానుకోట జిల్లాకు లగచర్ల ఘటనకు మద్దతుగా మానుకోటలో చేయబోయే ధర్నాకు వస్తున్న మాజీ మంత్రి కేటీఆర్ ను గిరిజనులు అందరితో కలిసి, మహిళలతో కలిసి అడ్డుకుంటాం. మానుకోటకు ఒక చరిత్ర ఉంది. అది రాళ్ల వర్షం. ఆ చరిత్ర రేపు పునరావృతం కావొద్దు. అంటే కేటీఆర్ వారి ధర్నా కార్యక్రమాన్ని విరమించుకోవాలని హెచ్చరిస్తున్నాం.విద్యార్థుల బలిదానాల మీద, ఉద్యమకారుల బలిదానాల మీద గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఈరోజు మీ పదవులు ఊడిపోగానే మీకు గిరిజనలు, ప్రజలు గుర్తుకొస్తున్నారు. అదే 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పుడు కనీసం మంత్రులకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వని ఘనత మీది కాదా అని మేము అడుగుతున్నాం.అదేవిధంగా 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదు. ఉద్యమకారులనుమరిచిపోయారు.విద్యార్థులనుమరిచిపోయారు. కేవలం మీ కుటుంబంలో నాలుగు ఉద్యోగం రాగానే రాష్ట్రమంతటా ఉద్యోగం వచ్చినంతగా మీరు ఫీల్ అయి తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని ఎంజాయ్ చేశారు.గత మీ ప్రభుత్వంలో ఇదే మానుకోట గిరిజన జిల్లాలో కలెక్టర్ కార్యాలయం పేరుతో, మెడికల్ కాలేజ్ పేరుతో గిరిజనులకు సంబంధించిన భూములు లాక్కొని అందులో సగం భూమిని మీ మాజీ ప్రజా ప్రతినిధులు కబ్జా చేసుకుని గిరిజన మహిళలు అని చూడకుండా, సంకలో చంటి పిల్లలను కూడా చూడకుండా అర్ధరాత్రి జైలుకు



పంపించిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. అప్పుడు గిరిజనలు మీకు గుర్తుకు రాలేదా. అప్పుడు నువ్వు మీ అయ్యా కెసిఆర్ ఏ ఫామ్ హౌస్ లో పడుకున్నారు. మా పిల్లలకు ఉద్యోగాలు కల్పించకుండా కేవలం గొర్లు, బర్లు, చేపలు అమ్ముకొని సీసాల సీసాలు మందు తాగి ఆగం అవ్వాలని వారెవ్వరు మిమ్మల్ని ప్రశ్నించకుండా వారి భవిష్యత్తును నాశనం చేసింది మీరు కాదా. తండాలలో గల్లికో బెల్ట్ షాపులు ఏర్పాటు చేయించింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బాబు నాయక్ తండాకు చెందిన గిరిజనుల భూములు లాక్కుంటున్నారని గిరిజనులకు మద్దతుగా ఉన్న గిరిజన వార్డు కౌన్సిలర్ అయిన భూక్య రవి తమ ప్రభుత్వానికి అడ్డంగా ఉన్నాడని చెప్పి హత్య చేయించింది మీరు కాదా.భూక్య శ్రీను అనే మరో వార్డు కౌన్సిలర్ కు చెందిన దాదాపుగా 40 ఎకరాల భూమిని అగ్రకులాలకు చెందిన భూకబ్జాదారులు కబ్జా చేసుకొని అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటే భూ కబ్జా దారులకు సహకరించింది మీ మాజీ ప్రజాప్రతినిధులు కాదా అని ప్రశ్నించారు. అప్పుడు నువ్వు మీ అయ్యా ఏ ఫామ్ హౌస్ లో పడుకున్నారని మేము అడుగుతున్నాం.మానుకోట మున్సిపాలిటీ అభివృద్ధి పేరుతో 50 కోట్లు.మానుకోట మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని చెప్పి మానుకోటకు వచ్చిన మీ అయ్యా కేసీఆర్ 50 కోట్లు ప్రకటించిండు. ఆ డబ్బులు ఎక్కడ పోయాయి. ఈ విధంగా దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మసి పూసి మారేడు కాయ చేస్తామని అనుకుంటే తెలంగాణ ప్రజానీకం సరైన బుద్ధి చెప్పి మీ ఉద్యోగాలు ఊడిపోయే విధంగా తీర్పు ఇచ్చారు. అది ఇంకా మీకు సరిపోలేదా అని అన్నారు.రేపు కనుక మీ బ్యాచ్ మానుకోటలో అడుగుపెడితే వేలాదిమంది గిరిజనులతో గిరిజన మహిళలతో కలిసి మానుకోట లో ఉన్న రాళ్లకు పనిచెప్పాల్సివస్తుంది.ఖబర్దార్ కేటీఆర్ ఇకనైనా మీ మానుకోట పర్యటనను మానుకోండిఅనిహెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ టౌన్ అధ్యక్షుడు ధారావత్ అత్తిరాం నాయక్ యూత్ కార్యదర్శి సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అతి పురాతనమైన హనుమాన్ ధనుర్ధారి విగ్రహం దర్శనం



రామగుండం నవంబర్ 20. (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా:రామగుండం ఏరియా(బి పవర్ హౌస్ దగ్గర)అతి పురాతన కాలం నాటి హనుమాన్ ధనుర్ధారి ఆంజనేయ రాతి విగ్రహం, పశువుల కాపరులుకి దర్శనం అవడం జరిగింది.ఆప్రాంతంలోని యువత ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుని, పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో అతి పురాతన కాలం నాటి హనుమాన్ దనుర్ధారి విగ్రహం లభించడం చర్చనియంషంగా మారింది.

# మారుమూల గ్రామం జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎన్నికైనా మొగులోజు సిరి

**- మీడియాకు వివరాలు వెల్లడించిన గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 20(నిజం న్యూస్ ) తండ్రి దేశం కోసం జవాన్ కావాలనుకున్నాడు....భారత సరిహద్దులో సేవలు అ%శీ%దించాలనుకున్నాడు...పేదరికంతో పాటు వృద్ధాప్యంలోనున్న తల్లిదండ్రుల సంరక్షణతో ఆశయం ఆగిపోయింది...ఐతేనేం కన్న కూతురుతో తన కల నెరవేర్చాలని అనుకున్నాడు...దేశం తరుపున తన కూతురు ఆడాలనుకున్నాడు...తన కుమార్తెలోని ఆటపైనున్న ఆసక్తిని గ్రహించి తర్ఫీదు ఇప్పించాడు...అంతే, 14 యేట చిన్న వయస్సులోనే అత్యంత ప్రతిభ కనబరచి అండర్-17 జాతీయ క్రీడ ఐన హాకీ జాతీయస్థాయి పోటీలకు ఎన్నికై అబ్బుర పరిచింది... కనీసం ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబానికి చెందిన మొగులోజు సిరి డాటర్ ఆఫ్ మొగులోజు రాజు... నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన మొగులోజు సిరి జాతీయ క్రీడ హాకీ అండర్-17 విభాగంలో జాతీయ స్థాయికి ఎన్నికై ఈ నెల 22 నుండి 27 వరకు హరియాణ రాష్ట్రం రోతక్ జిల్లాలో జరుగు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున హాకీ ఆడబోతున్నట్లు గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షులు, వ్యవస్థాపకులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ బుధవారం మీడియాకు తెలిపారు. గురిజాల గ్రామానికి చెందిన మొగులోజు రాజు వడ్రంగి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్నత్తనంలోనే తన కూతురు సిరిలోని ఆటలపై ఉన్న మక్కువను గ్రహించిన తల్లిదండ్రులు రాజు, రజిత పేదరికంలో ఉన్నప్పటికీ తన కూతురును ఎలాగైనా దేశం కోసం ఆడించాలని అనుకున్నారు. దాని కోసం ఆదిలాబాద్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ను ఎంచుకొని అందులో చేర్పించారు. చదువుతో పాటు సిరి హాకీ క్రీడ కోచ్ పెద్దివారు శ్రీనివాస్ దగ్గర పూర్తి స్థాయిలో శిక్షణ పొంది మెలకువలు నేర్చుకుంది. ఈ నెల 11,12,13 తేదీలలో నిజామాబాద్ జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68 వ, వార్షికోత్సవం సందర్భంగా నవ్య భారతి గ్లోబల్ హైస్కూల్ లో సిరి ఆదిలాబాద్ జిల్లా జట్టు తరుపున హాకీ క్రీడ ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యింది. ఈ నెల నవంబర్ 22 నుండి 27 వరకు హరియాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయిలో ఆడనుంది. ఉద్యోగుల ఐక్యవేదికతో పాటు గ్రామ ప్రజలు సిరిని అభినందించి జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. దీంతో ఎనిమిదవ తరగతి చదువుతున్న సిరి అందరికి స్ఫూర్తిగా నిలుస్తుంది.



# నూతన అక్షయ మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 20(నిజం న్యూస్ )నర్సంపేట వాస్తవ్యులు నల్ల సాగర్ గారి లినూతన అక్షయ మిల్క్ పార్లర్ ను(ఎస్ ఆర్ కే డైరీ ) ప్రారంభించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కే డైరీ మేనేజర్, ఎస్ ఆర్ కే డైరీ ఆఫీసర్లు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, టౌన్ నాయకులు, యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# దేశంలో మోదీ గారు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ వేపు వస్తున్న జనం

**- బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 20(నిజం న్యూస్ )ఖానాపురం మండల కేంద్రంలో ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షతన, మండల సీనియర్ నాయకులు తౌటు రమేష్ ఆధ్వర్యంలో ఖనాపురం నుండి తోటకూరి సాంబయ్య, వంగ ఉప్పలయ్య, వీరమల్ల కుమారస్వామి, వీరమల్ల వీరస్వామి, పుప్పాల భద్రయ్య, పుప్పాల శ్రీనివాస్, కె.ఆయిల్ రెడ్డి, ఎర్ర ఏసు, బోడ చంద్రు, బోడ మంగ్య, తక్కెళ్ళపల్లి వెంకన్న, చిన్నపేల్లి వెంకటయ్య, మేడపెల్లి యాకయ్య, పర్వతపు రాజయ్య, పొదిళ్ల శ్రీనివాస్ అలాగే వారితో పాటు 25 మంది మరియు తదితరులు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని బిజెపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో చేరే వారందరికి పార్టీలో సముచిత న్యాయం కల్పిస్తామని తెలియచేశారు, అందరూ సమన్వయంతో పని చేసి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలిపించుకోవాలని తెలియచేశారు. ఆలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా, ప్రభుత్వ అసమర్ధన పాలనపై ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరములు, నర్సంపేట అసెంబ్లీ కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లరావు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దామెరుప్పుల శేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు నార్లాపురం పాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, మండల సీనియర్ నాయకులు లింగబత్తుల యాకసాయన్న, రాధరపు అశోక్, లకుపతి, బి జే వై ఎం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్, మండల నాయకులు గొంది కిరణ్, కొరటాల శ్రీను, సహదేవ్, ఖలీల్, నరేష్, మల్లారెడ్డి పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న క్షేత్ర అభివృద్ధి బాధ్యత నాదే...

## సెలెస్టియల్ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



సిరిసిల్ల, నవంబర్ 20(నిజం చెపుతాం)అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సెలెస్టియల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.సుమారు 60 మంది విద్యార్థిని, విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులు బోధించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పాటలపై నృత్యాలు చేశారు.తరువాత ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... చాచా నెహ్రూ గారికి గులాబీలన్న పిల్లలను ఇష్టం, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అదేవిధంగా నేడు అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మనం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నమన్నారు.సాంస్కృతిక కార్యక్ర అనుభవాలను పంచుకున్నారు. మొదటిసారిగా 1954లో సార్వత్రిక బాలల దినోత్సవంగా స్థాపించబడిందన్నారు. మరియు అంతర్జాతీయ ఐక్యత, ప్రపంచవ్యాప్తంగా పిల్లలలో అవగాహన మరియు పిల్లల సంక్షేమాన్ని మెరుగుపరచడం కోసం ప్రతి సంవత్సరం నవంబర్ 20న జరుపుకుంటమన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ గౌడ్,ప్రిన్సిపాల్ బుర్ర భువన, వైస్ ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయ ప్రారంభోత్సవం




సిరిసిల్ల నవంబర్ 20 ,(నిజం చెపుతాం)సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంబించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, డీజీపీ జితేందర్.కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర అధికారులు.ఎస్పీ కార్యాలయం ప్రారంభం అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను తన చైర్ లో కూర్చోబెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిజిపి జితేందర్,ఎస్పీ అఖిల్ మహాజన్ కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు,సిరిసిల్ల కాన్స్టెన్సీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్రెడ్డి, పోలిస్ సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు.







**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- ప్రజా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- కేసీఆర్ ప్రజలనే కాదు..రాజన్నను సైతం మోసం చేసిండు**

**- బీఆరెస్ పాలనలో జరగని వేములవాడ అభివృద్ధి**

**- బండి సంజయ్ ఒక్క రూపాయి తేలే**

**- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం**

**- ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి**

**- జిల్లాలో రూ.694.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

వేములవాడ ఆర్ సి, నవంబర్ 20, (నిజం చెపుతాం)రాజన్న క్షేత్ర అభివృద్ధి బాధ్యత నాదేనని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. ముందుగా రాజన్నను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రజా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. జిల్లాలో రూ.694.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారు. 236 కోట్లతో మిడ్ మానేరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 166 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పాస్టర్ బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.50 కోట్లతో వేములవాడ పట్టణంలో నూలు డిపో నిర్మాణంకు, 47 కోట్ల 85 లక్షలతో మూల వాగు నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. 42 కోట్లతో రుద్రంగి మండలంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 28 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు.వేములవాడ పట్టణంలో కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభోత్సవం చేశారు. 3 కోట్ల 80 లక్షలతో వేములవాడ పట్టణంలో మురుగు కాల్వ పనులకు శంకుస్థాపన చేశారు. వీర్నపల్లిలో కోటి యాగాలు లక్షలతో పిహెచ్సి నిర్మాణం, మేడిపల్లిలో 5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు 5 కోట్ల, కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులకు 11 కోట్ల 79 లక్షలు విడుదల చేశారు.అనంతరం గుడి



చెరువు వద్ద బహిరంగ సభలో పాల్గొని, సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్సేనని, ఇప్పుడు మిగిలిన వాటిని పూర్తి చేసేది కూడా కాంగ్రెస్సే అని స్పష్టం చేశారు. కేసీఆర్ గడీలను కూల్చేందుకే పాదయాత్ర చేశానని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు నాయకత్వం వహించిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని సోనియా ఆనాడు మాట ఇచ్చారని గుర్తు చేశారు.కరీంనగర్ గడ్డపై ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని ప్రస్తావించారు. గతంలో పి.సి.సి చీఫ్ గా పాదయాత్ర సమయంలో వేములవాడ రావడం జరిగిందని, ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు, మిడ్ మానేర్ ముంపు బాధితుల సమస్యలు పరిష్కారం, వేములవాడ, సిరిసిల్ల , చొప్పదండి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.కలిగోట సూరమ్మ ప్రాజెక్టు పెండింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం అన్నారు.సిరిసిల్ల ప్యాకేజీ 9 పనులు జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.నవంబర్ 30 లోపు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాజెక్టు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపకల్పన చేస్తామన్నారు.గ్రామ స్థాయి నుంచి ఢీల్లి కు నాయకత్వం అందించింది కరీంనగర్ జిల్లా అని కొనియాడారు.దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన పివి నర్సింహా రావు అందించిన జిల్లా కరీంనగర్ అని గుర్తు చేశారు. రైతాంగానికి, యువకుల బాధ కలిగితే కరీంనగర్ నుంచే ఉద్యమాలకు మొదలయ్యాయని, సిరిసిల్ల, జగిత్యాల రైతాంగం పోరాటాలు ఎవరు మరువలేదన్నారు.2004 లో సోనియా గాంధీ కరీంనగర్ నుంచే హామి ఇచ్చారని పేర్కొన్నారు.పొన్నం ప్రభాకర్, జైపాల్ రెడ్డి వంటి ఎంపీలు విరోచితంగా పోరాడితే తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందని తెలిపారు.కరీంనగర్ జిల్లాకు ఎంపి బండి సంజయ్ ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని, 10 సంవత్సరాల కాలంలో గత ముఖ్యమంత్రి 20 లక్షల కోట్ల ఖర్చు చేసినా రాజన్న ఆలయానికి ఎందుకు అభివృద్ధి చేయలేదని, కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు ఎందుకు పెండింగ్ ఉన్నాయో ఆలోచన చేయాలని సూచించారు.గత ఎమ్మెల్యే ను కలవాలంటే ప్రజలు జర్మనీ పోవాలని, నేడు ఎమ్మెల్యే వేములవాడ వీదులలో దయ్యంలా తిరుగుతున్నాడని హాస్యం పలికారు.వేములవాడ ఎమ్మెల్యే కృషి ఫలితంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.సిరిసిల్ల ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయకుండా నూలు డిపో, వైద్య కళాశాల ఏర్పాటు చేశామని, గల్ఫ్ కార్మికుల గురించి స్థానిక నాయకుల ఆలోచన మేరకు బోర్డుతో పాటు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు 5 లక్షల పరిహారం అందజేశామన్నారు. గత సీఎం పడావు పెట్టిన ప్రాజెక్టుల మళ్ళీ ప్రారంభిస్తున్నామని, గతంలో రైతులకు రుణమాఫీ చేస్తే నేను చేయాల్సిన అవసరం లేదు కదా అని తెలిపారు.11 వేల కోట్ల రుణ మాఫీ 5 సంవత్సరాల చేస్తే , మన ప్రభుత్వం 25 రోజుల్లో 18 వేల కోట్ల మాఫీ చేశామని, గత ప్రభుత్వంలో జరిగిన రుణమాఫీ, నేడు జరుగుతున్న రుణమాఫీ పై చర్చ పెడ్తామని, ధైర్యం ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు.వందలాది బిడ్డలు ఆత్మహత్య చేసుకున్న వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని, 10 నెలల పాలనలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.కోటి 10 లక్షల మంది ఆడబిడ్డ ఉచితంగా బస్సు ప్రయాణం, 3700 కోట్ల ఖర్చు పెట్టామని పేర్కొన్నారు.500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని, సన్న వడ్ల ధాన్యాన్ని 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో 66 లక్షల ఎకరాల్లో వరి పంట సాగుతో రికార్డు స్థాయిలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఈ పర్యటనలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో1306 రోజులుగా పేదలకు,అనార్థులకు అన్నదానం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




వేములవాడ నవంబర్ 20 (నిజం చెపుతాం) దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1306 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న మరియూ భీమేశ్వర ఆలయాల వద్ద అన్నార్తులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని లినేటి అన్నదాతలుగా దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, చిలుక గట్టు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ప్రగతి నవీకరణ కోరుతూ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ నవంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లోని బ్రహ్మ శంకర్ నగర్ కమ్యూనిటీ హాల్లో సమగ్ర కుటుంబ సర్వే పురోగతిపై చర్చించేందుకు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు సమాజంలోని అన్ని వర్గాలకు సాధికారత కల్పించడమే ఈ సర్వే లక్ష్యం ప్రగతి సమీక్ష సర్వే పూర్తి స్థాయి అధికారులు ఎదుర్కొంటున్న సవాళ్లను రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు సర్వే విజయవంతమయ్యేలా మద్దతు ఇవ్వాలని రహమత్ నగర్ డివిజన్లోని ప్రజలను ఆయన కోరారు జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బాల్రాజ్ ఎన్యూమరేటర్లు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు వివిధ సంఘాల నాయకులు సమావేశానికి హాజరయ్యారు ఈ సమీక్షా సమావేశం సమర్థవంతమైన పాలన సమాజ అభివృద్ధికి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది వాటాదారులను నిమగ్నం చేయడం సంభావ్య సమస్యలను పరిష్కరించడం ద్వారా సర్వే లక్ష్య జోక్యాల కోసం విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది చివరికి రహ్మత్ నగర్ డివిజన్ నివాసితులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

## అంబర్ పెట్ డివిజన్ నరేంద్ర నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: నవంబర్20( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి స్థానికంగా ఉన్నటువంటి విద్యుత్ పోల్ సమస్యని పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులకు సిబ్బందికి తెలియజేసి సమస్యని వీలైనంత త్వరగా పరిష్కరించవలసిందిగా తెలియజేశారు, అలాగే త్వరలోనే బస్తీలో నూతన సీసీ రోడ్లు కూడా వేయడం జరుగుతుందని స్థానిక బస్తి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,మోహన్,శివ, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలను తీర్చే దైవం హరిహర సుతుడు అయ్యప్ప



శేరిలింగంపల్లి, నవంబర్ 20 ( నిజం చెపుతాం ) : - గోపనపల్లి తాండా లో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ. ముఖ్యఅతిథిగా హాజరైన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తాండా సీనియర్ నాయకులు శ్రీరామ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు చేకూరుతాయి.శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహర సుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. తదంతరం వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివసింగ్, సీనియర్ నాయకులు, నర్సింగ్ నాయక్, ప్రభాకర్,ప్రకాశ్,బాబులు నాయక,అయ్యప్ప స్వాములు ,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణానికి "శివశక్తి" అధినేత రూ. 10 లక్షల విరాళం

**- స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఆలయ నిర్మాణానికి సహకారం**



షాద్ నగర్ నిజం చెపుతాం నవంబర్ 20 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కోసం శివశక్తి కంపెనీ అధినేత కృష్ణ కుమార్ బ్రదర్స్ 10 లక్షల రూపాయల నగదును అయ్యప్ప సమాజ భక్తులకు అందజేశారు. బుధవారం స్థానిక ఆలయంలో కృష్ణ కుమార్ బ్రదర్స్ పది లక్షల రూపాయల నగదును ఆలయ నిర్మాణం కోసం అందజేయడం విశేషం. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఆలయ నిర్మాణం కోసం కంపెనీ యాజమాన్యం 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని అయ్యప్ప భక్తులు తెలిపారు. అదేవిధంగా మేక కూడా గ్రామానికి చెందిన సూక్యానాయక్ 50వేల రూపాయలను నిర్మాణం కోసం విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ జిల్లెళ్ల బాల్ రెడ్డి, బాతుక లక్ష్మయ్య యాదవ్ స్వామి, బంటారం దర్శన్ గౌడ్ స్వామి, వావిలాల హరి జీవన్ స్వామి,వంకాయల రాంరెడ్డి, పాలకొండ చంద్రశేఖర్ గౌడ్, సట్టి నవాజ్ రెడ్డి స్వామి, చిందం నర్సింహ, దేపల్లి కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ,జంగ నర్సింలు,

## మ్యాక్స్‌బియన్ ఫార్మా కంపెనీలో అవినీతి జరిగిందని కె.ఎ పాల్ ఆరోపించారు



జూబ్లీహిల్స్ నవంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్) కేఏ పాల్ రేవంత్ రెడ్డి అల్లుడు మాక్స్ బియన్ ఫార్మా కంపెనీపై ప్రముఖ మత ప్రచారకుడు మానవతావాది పాల్ పేలుడు ఆరోపణలు చేశారు కంపెనీ లో పెట్టుబడి పెట్టిన వందల వేల కోట్ల రూపాయల మూలాన్ని డాక్టర్ పాల్ ప్రశ్నించారు ఇటీవల ప్రసంగించిన సందర్భంగా డాక్టర్ పాల్ మాట్లాడుతూ ఈ డబ్బు ఎక్కడి నుండి వస్తోంది నేను రెండు మూడు రోజుల్లో కొడంగల్ను సందర్శిస్తాను ఆత్మహత్యలకు తొందరపడకండి వారి అవినీతిని బయటపెట్టి న్యాయం జరిగేలా చూస్తాము ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో అవినీతిపై పెరుగుతున్న ఆందోళనల మధ్య డాక్టర్ పాల్ వ్యాఖ్యలు వచ్చాయి అతని ఆరోపణలు విస్తృత చర్చకు దారితీశాయి మరింత పారదర్శకత కోసం పిలుపునిచ్చాయి మాక్స్బియన్ ఫార్మా కంపెనీపై ఆయన చేసిన తాజా ఆరోపణలు ఫార్మాస్యూటికల్ రంగంలో జవాబుదారీతనంపై చర్చకు దారితీశాయి.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో టీటీడీ చైర్మన్ బొల్లినేని రమణయ్య నాయుడు భేటీ అయ్యారు



జూబ్లీహిల్స్ నవంబర్ 20 (నిజం చెపుతాం న్యూస్) సుహృద్భావ సమావేశంలో టిటిడి (తిరుమల తిరుపతి దేవస్థానం) చైర్మన్ బొల్లినేని రమణయ్య నాయుడు బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు నందినగర్ నివాసంలో టిటిడి ఛైర్మన్ కెటిఆర్‌కు వెంకటేశ్వర స్వామి ప్రసాదం శాలువాతో గౌరవం ఆప్యాయత గుర్తుగా అందజేశారు ఈ సమావేశం ఇద్దరు నాయకులు వారి సంబంధిత సంస్థల మధ్య సామరస్య సంబంధాన్ని హైలైట్ చేస్తుంది బహుమతుల మార్పిడి పరస్పర గౌరవం ప్రశంసలను సూచిస్తుంది ప్రసాదం లార్డ్ వెంకటేశ్వరుడి నుండి ఆశీర్వాదాలను శాలువా గౌరవ ప్రశంసలను సూచిస్తుంది

# అధికారుల ఆశకు.. బలైన అత్యాశ బిల్డర్ ..



శేరిలింగంపల్లి, నవంబర్ 20 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి గచ్చిబౌలి సిద్దిక్ నగర్లో మంగళవారం సాయంత్రం ఐదు అంతస్తుల భవనం వొక పక్కకి ఒ రి గి పో వ టం తో నివాసితులలో, స్థానికులలో భయాన్ని గందరగోళాన్ని సృష్టించింది.. భవనానికి అనుకొని బిల్డర్ నిర్మాణం కోసం సెల్లార్ తవ్వడంతో ఈ సమస్య ఏర్పడింది అని.. ఈ బిల్డింగ్ యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఐతేయ్ ఈరోజు బుధవారం అధికారులు పోలీసులు తో కలిసి సిద్దిక్ నగర్ లో ఓవైపుకు ఓరిగిన ఐదు అంతస్తుల భవనం భయాందోళనలో స్థానికులు సరైన నిర్మాణ ప్రమాణాలు పాటించకుండా భవనం పక్కన ఇంకో ఇంటి నిర్మాణ కోసం సెల్లర్ గుంత తవ్విన వైనం ఘటన స్థలికి చేరుకున్న అధికారులు డీఆర్ఎఫ్ బృందాలు భవనం చుట్టు పక్కల ఉన్న నివాసాల్లో ని ప్రజలను ఖాళీ చేస్తున్న అధికారులు. ఐదు అంతస్తుల భవనం అధికారులు కూల్చివేయడం జరుగుతుంది.

# అధికారుల నిర్లక్ష్యం వలన పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న అక్రమ కట్టడాలు



శేరిలింగంపల్లి, నవంబర్ 20 ( నిజం చెపుతాం ) :- నాణ్యత లేకుండా ఇష్ట రాజ్యాంగ భవనాలను నిర్మించి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటవాడుతున్న అక్రమార్కులను, అవినీతిని ప్రోత్సహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవి కుమార్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వలన రోజుకు కొన్ని వందల అక్రమ కట్టడాలు నిర్మించి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఐదు, ఆరు అంతస్తుల భవనాల కట్టి వ్యాపారాలు చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న వ్యక్తుల తీరును ఖండిస్తూ. ఈరోజు కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ లో ఓ ఇంటి యజమాని జిహెచ్ఎంసి శాఖ నుండి పర్మిషన్స్ లేకుండా 50 గజాలలో ఐదంతస్తుల భవనాన్ని నిర్మించి పెను ప్రమాదాన్ని సృష్టించాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపూర్ అంజయ్య నగర్ లో టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో చిన్నచిన్న ఖాళీ స్థలాలలో బౌల అంతస్తుల భవనాలను నిర్మించి హాస్టల్స్, హోటల్స్ లకు రెంటుకిచ్చి డబ్బు గడిస్తున్నారని తెలుపుతూ ఈరోజు జరిగిన సంఘటన చూస్తే అందరికీ అర్థమైతుందని తెలుపుతూ ఇలా పర్మిషన్ లేకుండా భవనాలు నిర్మించడం వలన జిహెచ్ఎంసి శాఖకు రెవెన్యూ తగ్గిపోయి తద్వారా ఆ ప్రాంతంలో సరిపడా రోడ్లు లేక, సరైన డ్రైనేజీ లేక ఎన్నో సంవత్సరాల నుండి స్థానికంగా ఉంటున్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇకనుండి అయినా జిహెచ్ఎంసి అధికారులు గానీ టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని నీతి, నిజాయితీతో పనిచేసి పర్మిషన్స్ ఇవ్వాలని కోరారు, ప్రమాదవశాత్తు భవనం క్రిందకు కృంగి విరిగిపడితే ఎంతోమంది ప్రాణాలను కోల్పోతుంటిమి దేవుడి దయతో ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదు కాబట్టి అందరం ఊపిరి పీల్చుకున్నామని, ఇకనైనా హైడ్రా అధికారులు అక్రమ కట్టడాలను, నాణ్యత లేకుండా నిర్మించిన భవనాలను గుర్తించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను,హైడ్రా కమిషనర్ని కోరారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంజనేయులు సాగర్, సంతోష్, మన్యంకొండ, సరోజ రెడ్డి, మహేష్ ,మరియు బస్తీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాజాబా రెస్టారెంట్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 నిజం చెబుతాం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని చిన్న బజార్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కాజబాః రెస్టారంట్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బిల్డర్స్ సర్వసభ్య సమావేశం జక్క వెంకటరెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 20, (నిజం చెబుతాం)ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలోతెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారులు మరియు పిఎంసి మాజీ మేయర్ జక్కా వెంక రెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వాళ్ళం మనమే మార్కెట్ ను సృష్టించుకోవాలి అని. ఇప్పుడు బిల్డర్స్ మార్కెట్ కాదు బయ్యర్స్ మార్కెట్ గా మారిందని కొనుగోలుదారులకు ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయి అని చెప్పినారు ఈ అవకాశాన్ని కొనుగోలు దారులు వినియోగించుకోవాలని చెప్పినారు. రియాల్టర్స్ ఎవరు భయపడవద్దని తప్పకుండా మార్కెట్ కొద్దిరోజుల్లో ఊపు అందుకుంటదని చెప్పినారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు శారగొండ కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, చైర్మన్ రమేష్ ,అడ్వైజర్ రమేష్ బాబు, కోశాధికారి మురళి, ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి, రాజేష్ రెడ్డి, బిల్డర్స్ సభ్యులు. ఈ కార్యక్రమానికి హోస్టుగా వివరించిన సర్వోత్తమ్ స్టిల్స్ ఎండి పాల్గొన్నారు

# అట్టహాసంగా సిపిఐఎం 8వ పట్టణ మహాసభ

## - పట్టణంలో ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించిన ఎర్రదండు.






భద్రాచలం నవంబర్ 20 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భూమిపోతుందన్నఆందోళలోజరిగిన సంఘర్షణే లకచర్ల ఘటన అని భూమి పోతుందన్న భయంతో రైతులు ఆందోళన చేస్తే కావాలని ప్రభుత్వం కుట్రతో జరిగిన దాడిగా చిత్రీకరించి అమాయక రైతులపై కేసులు మోపుతుందని పార్టీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినే సుదర్శన్ రావు ఆరోపించారు.బుధవారం సిపిఐఎం పట్టణఎనిమిదవ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మణిపూర్ లో సంవత్సర కాలంగా మారనహోమం జరుగుతుంటే స్పందించని మోదీ రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతామని ప్రలోభావాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే అన్న విధంగా ప్రజా వ్యతిరేక విధానాలతోవరిపాలనకొనసాగిన స్తున్నారని విమర్శించారు. ఎద్దేళ్ల టిఆర్ఎస్.ప్రభుత్వం,అవలంబించినవిధానాలబాటలోనే రేవంత్ సర్కారు పయనిస్తుందని ఇదే పద్ధతి కొనసాగితే కాంగ్రెస్ పార్టీపై పోరుబాటతప్పదనిహెచ్చరించారు. దేశవ్యాప్తంగా సిపిఐ ఎం పార్టీ మహాసభలు స్ఫూర్తిదాయకంగా కొనసాగుతున్నాయని ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై మహాసభలలో పోరాటాలను రూపొందించుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఐటిడిఏ లను బలోపేతం చేయాలి.మీడియం బాబురావు గత ప్రభుత్వం కనీస ఐటిడిఏ పాలకమండలి సమావేశాలకు కూడా సకాలంలోనిర్వహించకుండా ఐటిడిఏ లను నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ సంవత్సరకాల పాలనలో కూడాఅదేవిధానాలనుకొనసాగిస్తుందని మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీలు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టలాడుతున్నారని విద్యా వైద్యం నేటికీ అందని ద్రాక్ష లాగనే మిగులుతున్నాయని బాబురావు అని ఆవేదనవ్యక్తంచేశారు.ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం పూర్తయిందని ఉత్సవాలు నిర్వహించుకోవడం మానేసి సంవత్సర కాలంలో ఏం సాధించావో సమీక్షించుకోవాలని హితవు పలికారు. తునికాకు సమస్య పోడు భూముల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఆదివాసీలు గిరిజనులు పోరాటాల రూపకల్పనకు మహాసభలు వేదికలు అవుతున్నాయని అని సందర్భంగా స్పష్టం చేశారు.ఆరు గ్యారంటీల కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్యప్రభుత్వ ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన 6 గ్యారంటీలు కాదు కదా ఒక గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపుకనకయ్యఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల కోసం దశల వారి పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా శాఖ మహాసభలను పూర్తిచేసుకుని మండల మహాసభలు అత్యంత ఉత్తేజ పూరిత వాతావరణంలో జరుగుతున్నాయని ప్రజా సమస్యలపై చర్చించి పోరాటాలను ఈమహాసభలోరూపొందించుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమాల గడ్డైన భద్రాచలంలో అమరవీల స్ఫూర్తితో పోరాట పందాలు మహాసభలో రూపొందించుకోబోతున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.సర్వే పేరుతో పథకాల కోత విధిస్తే గద్దె దిగడం ఖాయంరాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు,కుల గణ సర్వే పేరుతో ఆస్తులు వివరాలను సేకరిస్తూ సంక్షేమ పథకాలను ఎత్తివేయాలని చూస్తే ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని పార్టీ రాష్ట్ర సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి ప్రతి మహిళకు 200500 ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. భద్రాచల అభివృద్ధికినిధులుకేటాయించాలని మచ్చ డిమాండ్ చేశారు.కరకట పునర్ నిర్మాణం కోసం దశల వారి పోరాటాలకు కార్యకర్తల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఒకే పంచాయతీగా ఎన్నికల నిర్వహించాలి,ఏజె రమేష్గడిచిన పదేళ్లుగా అభివృద్ధికి దూరమవుతున్న భద్రాచలం పట్టణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని పార్టీ రాష్ట్ర సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణాన్ని ఒకే పంచాయతీగా ఏర్పాటు చేసి వెంటనే ఎన్నికలు జరపాలని ఆయన కోరారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు మహాసభలలో దసరా వారి పోరాటాలను రూపొందించుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పట్టణ ఎనిమిదో మహాసభ సందర్భంగా పట్టణాన్ని మొత్తం తోరణాలతో అలంకరించిన ఆ పార్టీ శ్రేణులు అమరవీరుల స్తూపం వద్ద పార్టీ శ్రేణులు నివాళులర్పించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం మహాసభ ప్రాంగణం వద్ద అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించి మహాసభను ప్రారంభించారు. అటహాసంగా ప్రారంభమైన ఈ మహాసభ కి అధ్యక్ష వర్గంగా బండారు ఆందోళన శరత్ బాబు సున్నం గంగ వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ కారం పుల్లయ్య కొలగని బ్రహ్మాచారి మాట్లాడారు అనంతరం మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రవేశపెట్టగా అమరవీరులకు సంతాప తీర్మానాన్ని పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు ప్రవేశపెట్టారు మహాసభలో పలు తీర్మానాలను మరో కార్యదర్శి వర్గ సభ్యులు పారిల్లి సంతోష్ కుమార్ నాదెల లీలావతి ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం పలికారు. మూడంల మంది ప్రతినిధులు పాల్గొన్నారు సీతాలక్ష్మి చుక్క మాధవరావు బెల్లంకొండ కుసుమ కొరడా శ్రీనివాస్ లక్ష్మీకాంత్ కుంజా శ్రీను నకిరేకల్ నాగరాజు భూపేంద్ర సతీష్ బాబు ఝాన్సీ కనక శ్రీ పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను చేదించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## - జిల్లా ఎస్పీ. రోహిత్ రాజ్ ఐపీఎస్ .



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సత్యనారాయణ , నవంబర్ 20 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఇందులో భాగంగా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 43 సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో మరియు నేరాలు ఛేదించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని అన్నారు. జిల్లాలో ఇప్పటికే సీసీ కెమెరాలు సహాయంతో చాలా నేరాలను ఛేదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేసారు. అనంతరం పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి అక్కడ నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు,సమస్యాత్మక వ్యక్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీఐ వినయ్ కుమార్,ఎస్సై ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్ఐలు సుమన్,రాఘవయ్య,జీవన్ రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకై పటిష్టమైన చర్యలు

## - బట్టుపల్లి,కరకగూడెం పాఠశాలలు, మత్తు పదార్థాల నివారణపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కరకగూడెం ఎస్సై రాజేందర్ మండల వ్యాప్తంగా పరిధిలోని పాఠశాలలు విద్యార్థిని,విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన వాటిల్లే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.చాలామంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని,మత్తు వలన విచక్షణ కోల్పోయి ప్రమాధాలకు గురవ్వడం,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం చేస్తున్నారని, అలాంటివారిలో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా యువత భవిష్యత్తు నాశనం కాకూడదనే సదుద్వేశంతో పోలీస్ శాఖ తరపున ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా పాఠశాలలు చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మండలంలోని అన్ని స్కూళ్లు, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేసినా,విక్రయించినా,వినియోగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై రాజేందర్, రైటర్ దుర్గారావు, శివ పోలీస్ సిబ్బంది. ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# టివీ కాలనీ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 20 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్ టీవీ కాలనీ పార్క్ అభివృద్ధి పనులను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. టివీ కాలనీ బుధవారం రూ.10 లక్షలతో చేపట్టిన పార్క్ నిర్మాణానికి రజితపరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం రజితపరమేశ్వర్ రెడ్డి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. కాలనీవాసులను ప్రత్యక్షంగా కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను దశల వారీగా పరిష్కారం చేయనున్నట్లు గా తెలిపారు. కార్యక్రమంలో సత్తి రెడ్డి భవాని,రాధారెడ్డి,లూకాస్ ,ఇందుమతి వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,బొక్క సురేష్ కవిత,సరళ,సందీప్ ,నామ్ రాజ్ రెడ్డి దేవి ,రఘువీర్,శివరాజ్ వెంకటేష్ శంకరయ్య ,ధనరాజ్ ,దాస్,బులెట్ అశోక్ ,అలీం ,బాబు రావు భాస్కర్ సత్యనారాయణ ,శంకర్ నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కృత్రిమ గర్భాదారణ తో మేలుజాతి పశు సంపద



డా ఎన్ నేతాజీ సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి నవంబర్ 20 (నిజం చెపుతాం )పాడి రైతులు తమ పశువులను సకాలంలో ఏదను గుర్తించి కృత్రిమ గర్భాదారణ టీకాలు వేయిస్తే మేలుజాతి దూడలు పుడతాయని మరియు లింగ నిర్ధారణ టీకాలు వేయిస్తే ఆడ దూడలు పుడతాయాని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసువాలని నారాయణ ఖేడ్ మండల పశువైద్యాధికారి డా. నేతాజీ అన్నారు.బుధువారం నాడు జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరంలో ఆయన పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరంఅయిన మందులు అందించారు. ఈ సందర్బంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పశువులు సకాలంలో ఎదకు వచ్చేలా చుడి కట్టెల చూడాలని అప్పుడే రైతుకు లాభసాటిగా ఉంటుందని అన్నారు. మరియు గోపాల మిత్ర ధ్వారా తమఇంటి ముందు పశువులకు గర్భాదారణ టీకాలు వేసుకొని వారి సేవలు వినియోగించుకొని రైతులు మేలు జాతి పశు సంపద పెంచుకోవాలని అన్నారు. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి మాట్లాడుతూ దూడల పెంపకం పోషణ గురుంచివివరించారు ఈ కార్యక్రమంలో డా నేతాజీ సూపర్ వైజర్ తుక్కారెడ్డి. గోపాల మిత్రలు. ఏ సాయిలు. నాగ్గొండ. మల్లేశం. పాడి రైతులు పాల్గొన్నారు.

# కురుమ వైకుంఠధామానికి 20 లక్షలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 20 (నిజం చెబుతాం)ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ చిలుక నగర్ డివిజన్ కార్పోరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కార్పొరేటర్ కార్యాలయంలో కలిసి కురుమ వైకుంఠధామంలో శిథిలావస్థకు చేరిన బాత్రూంలను నూతన బాత్రూంలు నిర్మించుటకు 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ వారి కార్య బృందం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ను గొంగడి ,రుమాలు ,శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు

# మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని



భద్రాచలం నవంబర్ 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:23తారీఖున నల్లగొండ లో జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగే మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని బుధవారం భద్రాచలం అశోక్ నగర్ కాలనీ నందు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సినిగిరి చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది ముందుగా నల్లగొండలో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ కేవలం మాల మాదిగల మధ్య చిచ్చు అగ్రకులాలు పెడుతూనే ఉన్నారని ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే దళితులు వాడుకుంటున్నారని బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుప్రీంకోర్టు జడ్జిలు కూడా సుప్రీంకోర్టు జడ్జిలు కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు కొత్తగూడెం జిల్లాలో ఉన్న మాల ఉద్యోగస్తులందరూ మాల విద్యార్థులు మాల నాయకులు అంబేద్కర్ అభిమానులు అందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వరక సువార్త ఎర్రబోతు చిన్న రమణ చింతల సీతారత్నం ఎడ్ల స్వాతి ఎడ్ల వెంకట కుమారి గడిపల్లి రాజేశ్వరి సిద్ధి దేవరాజ్ లక్ష్మి విమల పావని ఎడ్ల రమేష్ భార్గవి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం నవంబర్ 20 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణ పరిధిలోనిఇండస్ట్రీఏరియా,కొత్త కాలనీ శాంతినగర్,గ్రంథాలయం,జగదీష్ కాలనీ,నందుఅభివృద్ధి సంక్షేమంలో భాగంగామండలస్థాయినాయకులుకార్యకర్తల సమన్వయంతో నూతనంగా మంజూరైన పలు సి.సి.రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన నియోజకవర్గశాసనసభ్యులుప్రజాసేవకులు,తెల్లం వెంకటరావు,ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకిపుష్పగుచ్ఛంఅందజేసి,ఘనస్వాగతంపలకడంజరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలోగ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు పి.ఆర్.ఏ.ఈ శ్రీరామ్, భద్రాచలం మండలం నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి,భీమవరం వెంకటరెడ్డి,ఎండి.నవాబ్,రాము, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.